

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 15 జూన్ 2024 పేజీలు : 04

# పుట్టపర్తి ప్రజలకు జీతగాడిగా సేవలు అందించా..

**- ఎల్లవేళలా వారికి అందుబాటులో ఉన్నా.. - ప్రజలు ఇచ్చిన తీర్పు మా బాధ్యతను పెంచింది - మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి వెల్లడి**



**అనంతపురం, జూన్ 14 ప్రభాతవార్త బ్యూరో**

పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు జీతగాడిలా ఉంటూ వారికి ఏ ఆపద వచ్చినా ఎల్లవేళలా అండగా ఉంటూ వారికి సేవలు అందించాను. నియోజకవర్గ ప్రజల ఇళ్లల్లో సంతోషం వచ్చినా దు:ఖం వచ్చినా వారి ఇళ్లకు వెళ్లేవాన్ని. వాకి చేసిన సేవలకు గుర్తింపుగా ఈ ఎన్నికల్లో పుట్టపర్తి నియోజకవర్గం నుంచి తన కోడలు పల్లె సింధూర రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించారని, ఈ విజయం మా బాధ్యతను మరింత పెంచిందని వారికి ఎప్పటికీ అందుబాటులో ఉంటానని టిడిపి సీనియర్‌నేత, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి వెల్లడించారు. ప్రభాతవార్త ప్రతినిధికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. గత ఐదేళ్ల కాలంలో మేము ప్రతిపక్షంలో ఉన్నా ప్రజలకు అండగా ఉంటూ వచ్చామని ఆయన వెల్లడించారు. 108 సర్వీసు కంటే ఇంకా ఎక్కువ సేవలు అందించామన్నారు. యాక్సిడెంట్లలో దెబ్బతిన్న కుటుంబాలను, చనిపోయిన కుటుంబాలను పరామర్శించి ఏదో విధంగా ఆదుకునేందుకు సాటి మనిషిగా ఎంతో కృషి చేశానని ఆయన వెల్లడించారు. పుట్టపర్తిలో ఐదు రోజులపాటు వరదలు వస్తే అక్కడే మకాం వేసి తాను సహాయ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నట్లు ఆయన వెల్లడించారు. పుట్టపర్తి నియోజకవర్గంలో గత 30 ఏళ్ల కాలంలో తమ నేత చంద్రబాబునాయుడు ఏడు సార్లు బి ఫారాలు ఇచ్చి ఎన్ని కల్లో బరిలో దిగేందుకు అవకాశం ఇచ్చారని, ఆయన రుణం మర్చి పోలేనిదన్నారు. పుట్టపర్తి నియోజకవర్గ వర్గంలో ఏ ఎన్నికల్లోనూ ఎవరితోనూ డొనేషన్లు తీసుకోలేదన్నారు. మిత్రుల దగ్గర బదులు చేసి మళ్లీ ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి కానీ ఎవరినీ ఇబ్బంది పెట్టి డొనేషన్లు వసూలు చేయలేదని ఆయన వెల్లడించారు. ఎంపిటిసి, జడ్పిటిసి ఎలక్షన్లలో వారి ఎన్నికల ఖర్చును తానే భరించానని, వారిపై కూడా భారం వేయలేదని ఆయన వెల్లడించారు. ఎంపిపి అధ్యక్షులను చేసేందుకు కూడా ఎక్కడా డబ్బులు తీసుకోలేదని పార్టీ కార్యకర్తలు, నాయకుల ఎప్పుడు అండగా ఉన్నానని ఆయన వెల్లడించారు. తమ కుటుంబానికి ఆరు సార్లు ఎమ్మెల్యే, ఒక సారి ఎమ్మెల్సీ టికెట్టు ఇచ్చినట్లు ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఈ ఎన్నికల్లో రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు కూటమిగా ఏర్పడటం తమ మేనిఫెస్టో ప్రజల్లోకి చొచ్చుకుపోవడం వల్ల మంచి ఫలితాలు వచ్చాయని, చంద్రబాబునాయుడు నాయకత్వంపై అచెంచెల విశ్వాసంతో ప్రజలు ఓట్లు వేశారన్నారు. తమ నేత చంద్రబాబునాయుడుని వైసీపీ ప్రభుత్వం జైల్లో పెట్టడంతో ప్రజల్లో సానుభూతి అమాంతం పెరిగిందన్నారు. ఎన్నికల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలు కసితో పని చేశారని ఆయన వెల్లడించారు. ఇదే సమయంలో పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, ఆయన బంధువులు వైసీపీ హయాంలో బిల్డర్స్ నుంచి పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేశారని, నియోజకవర్గంలో వెంచర్లు వేస్తే డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారని ఓడిసి, నల్లమాడ తదితర మండలాల్లో వైసిపి, అవినీతి, అక్రమాలు ఎక్కువయ్యాయని, ఆ ప్రభావం కూడా ఎన్నికల్లో తమకు అనుకూలంగా మారిందన్నారు. ఒక బ్రిడ్జి నిర్మాణానికి దాదాపు 70 లక్షల రూపాయలు గుడ్ విల్ తీసుకున్నారని, ఈ విధంగా వైసీపీ నేతల అవినీతి ప్రజల్లో చర్చనీయాంశంగామారిందన్నారు. అదే విధంగా ఎ మ్మెల్యేగా ఉన్న దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి బ్యాంకు రుణాలు తీసుకుని ఎగ్గొట్టిన విషయం, సొంత తోటకు సత్యసాయి మంచి నీటి పథకం నీరును మళ్లించడం లాంటి చర్యలు జనంలో చర్చ జరిగిందని ఆ ప్రభావం టిడిపికి అనుకూలంగా మారిందని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి వెల్లడించారు.

**193 చెరువులకు నీరందిస్తాం..**

పుట్టపర్తి నియోజకవర్గంలో 193 చెరువులకు హంద్రీనీవా ద్వారా నీరు అందిస్తామని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి వెల్లడించారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలకు నీరందిస్తామన్నారు. 3.45 కోట్లతో డిపిఆర్‌ను గత టిడిపి ప్రభుత్వ హయాంలోనే సిద్ధం చేశామని, ప్రధాన కాలువ పూర్తి అయింది కానీ లిప్టులు పూర్తికాలేదని, పెండింగ్ పనులు పూర్తి చేసి చెరువులకు నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా 101 కోట్లతో పుట్టపర్తి కేంద్రానికి మంచి నీరు అందించే పథకాన్ని కూడా పూర్తి చేస్తామన్నారు. అదే విధంగా 115 కోట్లతో ఓడిసి, అమడగూరు, నల్లమాడ మండలాలకు చిత్రావతి నుంచి మంచి నీరు అందించే పథకం పెండింగ్‌లో ఉందని, అది కూడా పూర్తి చేస్తామన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో రహదార్లు, ఇతర అభివృద్ధి పనులను తమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి, పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. శ్రీ సత్యసాయి జిల్లాకు భగవాన్ శ్రీ సత్యసాయి బాబా పేరు పెట్టినందున జిల్లాల మార్పు ఉండదని భావిస్తున్నానన్నారు. అలాంటి ప్రతిపాదన కూడా ప్రభుత్వం వద్ద లేదని ఓ ప్రశ్నకు సమాధానంగా పల్లె రఘునాథరెడ్డి తెలిపారు.




# చంద్రబాబునాయుడు అడుగు జాడల్లో నడుస్తా..

**- పార్టీ విజయానికి కృషిచేసిన ప్రతి కార్యకర్తను గుర్తు పెట్టుకుంటా - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ**




**సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ**

**శింగనమల, జూన్ 14 ప్రభాతవార్త**

ప్రజా ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామని నూతనంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశ పెట్టిన ఐదు పథకాలను నియోజకవర్గ ప్రజలందరూ వినియోగించుకోవాలన్నారు. ఐదేళ్లుగా చీకట్లో ఉన్న రాష్ట్రానికి ఇప్పుడే వెలుగు వచ్చిందన్నారు. ఇచిన్న మాట ప్రకారం నారా చంద్రబాబునాయుడు ఐదు హామీల మీద సంతకాలు చేశారని, అన్నా క్యాంటీన్లు పున:ప్రారంభించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారన్నారు. ల్యాండ్ టైట్లింగ్‌యాక్టు ఒక పిచ్చి తుగ్లక్ చర్య అని, కోర్టులు కూడా తెలిపాయని, అందుకే చంద్రబాబునాయుడు ఆ చట్టాన్ని రద్దు చేశారని ఆమె తెలిపారు. యువత స్కిల్ డెవలప్‌మెంట్, శిక్షణ కేంద్రాలు మండల కేంద్రాల్లో ఏర్పాటు చేస్తున్నందున వాటిని సద్వినియోగం చేసుకుని యువత వారి ఎదుగుదలకు బాటలు వేసుకోవాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా నెలకొన్న నీటి సమస్యను కూడా త్వరలోనే పరిష్కరిస్తానని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకానలు అందించే బాధ్యత తమ ప్రభుత్వందని ఆమెపేర్కొన్నారు.

ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు మాట్లాడుతూ.. రైతులకు ప్రతి సంవత్సరం ఆర్థిక సహాయం అందించి, సబ్సిడిపై పరికరాలు అందించి రైతులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకొచ్చే బాధ్యత మా ప్రభుత్వానికి ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, పసుపుల హనుమంతరెడ్డి, టిడిపి అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, మాజీ జడ్పిటిసి శాలిని, మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, మాజీ ఎంపిపి లక్ష్మిదేవి, పెరవలి చిదానందనాయుడు, గోరంట్ల మారుతినాయుడు, లాయర్ ఈశ్వర్‌రెడ్డి, మాజీ మండల కన్వీనర్ చితంబర దొర, రాఘవరెడ్డి, గుర్రం లక్ష్మినారాయణ, పొడరాళ్ల రవీంద్ర, ముకుందారెడ్డి, మాసుల్ చంద్రమోహన్, అబ్దుల్ జీలాన్, సి.వెంకటేష్, జడేజా, చెంద్రాయుడు, గంగాధర్, తరిమెల విజయ్, బిసి.బాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చేనేత రంగం అభివృద్ధికి సహకరించండి

**- కేంద్ర టెక్స్‌టైల్ శాఖ మంత్రిని కోరిన రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**



**మంత్రి సత్యకుమార్ యాదవ్**

ధర్మవరం రూరల్, జూన్ 14 ప్రభాతవార్త

చేనేత కేంద్రమైన ధర్మవరాన్ని అభివృద్ధి చేయడానికి కేంద్రం నుంచి సహాయ సహకారాలు అందించాలని కేంద్ర టెక్ ్స టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌ను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరారు. రాష్ట్ర మ ంత్రి వర్గంలో చోటు దక్కించుకున్న సత్యకుమార్ యాదవ్‌కు కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో చేనేతలు తనపై ఎంతో నమ్మకంతో అండగా నిలిచి గెలిపించారని వారి రక్షణం తీసుకోవడానికి ధర్మవరంలో మార్కెటింగ్ వ్యవస్థ, టెక్స్‌టైల్స్ పార్క్, మెగా క్లస్టర్ మంజూరు చేసి పట్టు పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు సహకరించాల్సిందిగా ఆయన కోరారు. దీనిపై కేంద్ర మంత్రి స్పందిస్తూ ధర్మవరంలో చేనేత రంగం అభివృద్ధి కోసం తాను తప్పకుండా సహకరిస్తానని, కేంద్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని భరోసా ఇచ్చారు.

# హామీలను అమలు పరిచి మాట నిలుపుకున్న సీఎం చంద్రబాబు

**- చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యం - మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట**



**మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట**

**కదిరి, జూన్ 14 ప్రభాతవార్త**

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మెగా డిఎస్సీ, పెన్షన్ల పెంపు, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ ఫైళ్లపై సంతకాలు చేసి మాట నిలుపుకున్నారని, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. బాబుతో ప్రజల్లో వ్యక్తమైన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా పని చేస్తామన్నారు. చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, గ్రహించిన ప్రజలు చరిత్ర సృష్టించే విజయాన్ని కూటమికి ఇచ్చారన్నారు. జగన్‌కు అవకాశం ఇస్తే ప్రజా వేదికను కూల్చి వేశారని, అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేశారన్నారు. కూల్చివేత, జగన్ ఆలోచన అయితే నిర్మాణం అనేది చంద్రబాబు ఆలోచన అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, నిరంతరం ప్రజల కోసం మంచి చేయాలన్న ఆలోచనతో ముందుకు వెళ్తానన్నారు. ప్రనజలను ఇబ్బందులకు గురి చేస్తున్న కదిరి-రాయచోటి రోడ్డును పూర్తి స్థాయిలో నిర్మించి సెపెట ంబర్ ఆఖరులోగా వినియోగంలోకి తెస్తామన్నారు. మున్సిపాలిటీలో దాదాపు 720కిపైగా అక్రమ నిర్మాణాలు, చేపట్టారని ఇందులో కోట్ల రూపాయలు చేతులు మారాయన్నారు. మున్సిపల్ అక్రమాలపై విజిలెన్స్‌తో విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజా ప్రతినిధి వసూలు చేసిన ప్రతి నయా పైసాను కక్కిస్తామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో టిడిపి నాయకులు రాజశేఖర్‌బాబు, రాజేంద్రనాయుడు, డైమండ్ ఇర్ఫాన్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

**బంజారా సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు సన్మానం :**

ఆల్ ఇండియా బంజారా సంఘం ఆధ్వర్యంలో కదిరి ఎమ్మెల్యేగా ఎన్నికైన కందికుంట వెంకట ప్రసాద్‌కు ఆల్ ఇండియా బంజారా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక రోడ్లు భవనాల అతిథి గృహంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బంజారా సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పేదల ఇళ్ల మాటున ప్రకాష్‌రెడ్డి దోపిడి కనిపిస్తోంది

**- అన్ని లెక్కలు బయటకు తీస్తాం.. - రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం**



**అధికారులతో మాట్లాడుతున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత**

**అనంతపురం, జూన్ 14 ప్రభాతవార్త బ్యూరో**

గత ఐదేళ్లలో పేదల ఇళ్ల మాటున కోట్ల రూపాయల దోపిడి జరిగిందని మాజీ మంత్రి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి చేసిన ఈ అవినీతి లెక్కలను బయటకు తీస్తామని ఆమె స్పష్టం చేశారు. శుక్రవారం రోజున ఆమె అనంతపురం క్యాంపు కార్యాలయంలో పంచాయితీ రాజ్, గృహ నిర్మాణాల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉదయం పంచాయితీ రాజ్ అధికారులతో సమావేశమై.. నియోజకవర్గంలో నిధులు ఉండి పనులు చేయని రోడ్ల వివరాల గురించి ఆరాతీశారు. పంచాయితీ రాజ్ శాఖ నుంచి డైరెక్టుగా మంజూరైన రోడ్లు ఎన్ని నిధులు ఎంత వరకు ఉన్నాయన్నది తెలుసుకున్నారు. మార్కెట్‌యార్డు నిధుల గురించికూడా ఆరా తీశారు. పెండింగ్ బిల్స్ ఎన్ని ఉన్నాయన్నది తెలుసుకున్న తర్వాత నిధులు ఉ న్న చోట నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. వర్షాకాలంలో రోడ్లు దెబ్బతినే అవకాశం ఉందని తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

**గృహ నిర్మాణాలపై సీరియస్ ఫోకస్:**

రాప్తాడు నియోజకవర్గంలో గత ఐదేళ్లలో మంజూరైన ఇళ్ల గురించి పరిటాల సునీత ప్రత్యేకంగా దృష్టి సారించారు. పేదలకు చిరకాల స్వప్నంగా ఉన్న ఇళ్ల విషయంలో జరుగుతున్న నిర్లక్ష్యం, అవినీతి మీద ఆమె సీరియస్‌గా ఫోకస్‌పెట్టారు. ఇందులో భాగంగా శుక్రవారం సాయంత్రం గృహ నిర్మాణ శాఖ అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. అసలు నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఎన్ని ఇళ్లు మంజూరయ్యాయి. వాటి నిర్మాణ పరిస్థితి ఏంటి.. అలాగే ఇళ్ల నిర్మాణం కోసం జరిగిన భూ సేకరణ, తదితరాలను అడిగి తెలుసుకున్నారు.

# అనంత నుంచి ఇంకా పదవులు దక్కేనా..!

**- చీప్ విప్ రేసులో కాలవ..? - విప్‌ల రేసులో జెసి అస్మిత్, బండారు శ్రావణి..?**



కాలవ శ్రీనివాసులు,



జెసి అస్మిత్‌రెడ్డి



బండారు శ్రావణిశ్రీ

**అనంతపురం, జూన్ 14 ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంత్రి వర్గంలో శ్రీ సత్యసాయి జిల్లాకు రెండు మంత్రి పదవులు, అనంతపురం జిల్లాకు ఒక మంత్రి పదవి కేటాయించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అనంతపురం జిల్లాకు రాష్ట్రస్థాయిలో మరో ముఖ్యమైన పదవి కేటాయించే అవకాశం ఉంటుందని చర్చ జరుగుతోంది. అనంతపురం జిల్లాలోని 8 శాసనసభ స్థానాల్లో ఒకరికైనా మరో కీలక పదవి లభించే అవకాశం ఉందని టిడిపిలో చర్చ సాగుతోంది. రాష్ట్ర శాసన సభ స్పీకర్‌గా టిడిపి సీనియర్ నేత అయ్యన్న పాత్రున్ని నియమించిన నేపథ్యంలో డిప్యూటీ స్పీకర్ పోస్టు ఖాళీగా ఉంది. డిప్యూటీ స్పీకర్ లేదా చీఫ్ విప్ పోస్టుకు మాజీ మంత్రి, రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు పేరు వినిపిస్తోంది. టిడిపి

మిగతా 4లో..

# జిల్లా మంత్రులకు కీలక శాఖలు కేటాయింపు







**అనంతపురం, జూన్ 14 ప్రభాతవార్త బ్యూరో**

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ముగ్గురు మంత్రులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కీలక శాఖలను కేటాయించారు. ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌కు ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖను కేటాయించారు. ధర్మవరం బిజెపి ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్‌కు ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, వైద్య విద్యను కేటాయించారు. పెనుకొండ ఎమ్మెల్యే ఎస్.సవితకు బిసి సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన బడిన సంక్షేమం, చేనేత జౌళిశాఖను కేటాయించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు మూడు మంత్రి పదవులు ఇవ్వడం విశేషం. జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకునేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయి. గత వైసీపీ ప్రభుత్వంలో ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి ఒక్కరికే మంత్రి పదవి లభించింది. మొదట్లో పెనుకొండ నుంచి శంకర్‌నారాయణకు, ఆ తర్వాత కళ్యాణదుర్గం నుంచి ఉషాశ్రీ చరణ్‌కు మంత్రి వర్గంలో చోటు లభించిన విషయం తెలిసిందే.

# పకడ్బంధీగా సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షలను నిర్వహించాలి

**- జిల్లా కేంద్రంలో 7 వెన్యూ కేంద్రాల్లో పరీక్షలు - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్**



**మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్**

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 14 ప్రభాతవార్త**

జిల్లాలో సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షలు 2024ను పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సివిల్ సర్వీసెస్ పరీక్షలు-2024పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షలను జూన్ 16వతేదీ ఆదివారం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షలకు 2,795 మంది అభ్యర్థులు హాజరవుతారన్నారు. ఉదయం 9.30 నుండి 11.30 గంటల వరకు పేపర్-1 పరీక్ష, మధ్యాహ్నం 2.30 నుండి 4.30 గంటల వరకు పేపర్-2 పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో 7 వెన్యూ కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షల పర్యవేక్షణకు 7 మంది లోకల్ ఇన్స్పెక్టింగ్ ఆఫీసర్లను, 7 మంది రూట్, స్పెషల్ ఆఫీసర్లను నియమించడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాల ఎంట్రెన్స్ వద్ద మెటల్ డిటెక్టర్లను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి సౌకర్యం కల్పించాలని, మొబైల్ టాయిలెట్స్, మెడికల్ టీంలను ఏర్పాటు చేయాలని, నిరంతరం విద్యుత్ సరఫరా పరీక్షా కేంద్రాలకు కల్పించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద జిరాక్స్ సెంటర్లు, ఇంటర్‌నెట్ సెంటర్లను మూసివేయాలన్నారు. ఇతర ప్రాంతాల నుండి జిల్లా కేంద్రానికి వచ్చే వారికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. పెన్, పెన్సిల్, ఇ-అడ్మిట్‌కార్డ్, సెల్ఫ్‌ఫోటోలు, ఐడి ప్రూఫ్ లేదా ఇ-అడ్మిట్ కార్డ్‌లో పేర్కొన్న ఏదైనా ఇతర వస్తువులను మాత్రమే తీసుకెళ్లడానికి అనుమతి వుంటుందన్నారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, సివిల్ సర్వీసెస్ జిల్లా ఇన్స్పెక్టింగ్ ఆఫీసర్ హిమాంశం కుమార్, డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి, అడిషనల్ ఎస్పి విజయభాస్కర్‌రెడ్డి, లోకల్ ఇన్స్పెక్టింగ్ అధికారులు నరసింహారెడ్డి, అశోక్‌కుమార్, రాజశేఖర్, కళ్యాణి, రజిత, తిప్పేస్వామి, రూట్ ఆఫీసర్లు, స్పెషల్ అధికారులు రామసుబ్బారెడ్డి, ప్రభాకర్‌రావు, శిరీష, సుబ్రమణ్యం, ఓబులమ్మ, ఎర్రస్వామి, రఘునాథరెడ్డి, డిఎంహెచ్ఒ డాక్టర్ ఈబి.దేవి, ఏపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ సురేంద్ర, కలెక్టరేట్ ఏఒ అంజన్‌బాబు, వెన్యూ సూపర్‌వైజర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



**హాజరైన అధికారులు**

**కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు :**

సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షలు-2024 కోసం అనంతపురం కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని కంట్రోల్ రూమ్ నెంబర్ 8500292992ను అభ్యర్థులు ఉపయోగించుకోవాలని కంట్రోల్ రూమ్ 15,16 తేదీల్లో ఉదయం 10 నుండి సాయంత్రం 6 గంటల వరకు పనిచేస్తుందని కలెక్టర్ సూచించారు.

02ATP14_02ATP14.qxd 14-06-2024 PM 11:32 Page 1



## బిజెపి నాయకుల సంబరాలు


కేట్ కట్ చేస్తున్న రమేష్‌రెడ్డి, తదితరులు

**హిందూపురం టౌన్, జూన్ 14 ప్రభాతవార్త**

భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో బిజెపి జాతీయ కార్యదర్శి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్‌యాదవ్ వైద్యఆరోగ్యశాఖ మంత్రిగా నియమితులైన సందర్భంగా స్థానిక బిజెపి నాయకులు మినిస్ట్రీ ఆఫ్ సెంట్రల్ సీట్ డైరెక్టర్ రమేష్‌రెడ్డి, బిజెవైఎం జిల్లా అధ్యక్షులు రవితేజరెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రమేష్‌రెడ్డి మాట్లాడుతూ సత్యకుమార్ యాదవ్‌కు కేటాయించిన శాఖలో వందశాతం పనితీరు మెరుగుపరిచి సత్ఫలితాలను తీసుకొస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా నూతనంగా ఎన్నికైన మంత్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 11వవార్డు కౌన్సిలర్ అంజలి, రమేష్‌రెడ్డి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డి.గొల్లపల్లిలో అంగన్‌వాడి పిలుస్తోంది

**చిలమత్తూరు, జూన్ 14 ప్రభాతవార్త**


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని దేనికేతపల్లి సెక్టార్ డి.గొల్లపల్లి గ్రామంలో సిడిపిఒ ఆదేశాల మేరకు సూపర్‌వైజర్ ఆధ్వర్యంలో మండలంలోని పలు చోట్ల అంగన్‌వాడి పిలుస్తోంది కార్యక్రమంపై శుక్రవారం అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా డి.గొల్లపల్లి గ్రామంలో పిల్లల కుటుంబ సభ్యులను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేస్తూ ర్యాలీ చేయడం జరిగింది. పిల్లలకు పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అంగన్‌వాడి కేంద్రంలో చేర్పించే వారికి ఐదు సంవత్సరాలు నిండిన తరువాత ఆ ఊరి బడిలోనే చేర్చాలని పిలుపునిస్తూ వారికి ఆటపాటలతో ఆహ్లాదంగా వారి యొక్క ఆరోగ్యాన్ని కాపాడుతూ మన ఊరిలోనే వారి విద్యా భవిష్యత్తుకు పునాదులు వేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమానికి పర్యవేక్షకురాలు లలితమ్మ, స్కూల్ టీచర్లు అనిల్, హనుమంతప్ప, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రతి గ్రామంలో అంగన్‌వాడి పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించి పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

## లేపాక్షిలో టిడిపి విజయోత్సవ వేడుకలు



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం
ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

**లేపాక్షి, జూన్ 14 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన లేపాక్షిలో ఎంఆర్‌పిఎస్ నాయకులు తెలుగుదేశం పార్టీ విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ ఆవరణలో వున్న ఎన్‌టిఆర్ విగ్రహానికి ఎంఆర్‌పిఎస్ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం ఎంఆర్‌పిఎస్ నాయకులు సతీష్‌కుమార్ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలోనే మాదిగలు ఎంతో ఉన్నత స్థితికి ఎదిగారని తెలియచేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఆర్‌పిఎస్ నాయకుడు జిఎన్ నరసింహప్ప, శ్రీశైలం అధ్యక్షుడు నరసింహమూర్తి, మూర్తి, మద్దిపి నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సత్యకుమార్‌యాదవ్‌కు ఆరోగ్యశాఖామంత్రి పదవి కేటాయింపుపై బిజెపి నాయకులు హర్షం

**లేపాక్షి, జూన్ 14 ప్రభాతవార్త**


కేక్ కట్ చేస్తున్న బిజెపి నాయకులు

రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ధర్మవరం నియోజకవర్గం నుండి బిజెపి ఎమ్మెల్యేగా గెలుపొందిన బిసి సామాజిక వర్గానికి చెందిన సత్యకుకుమార్‌యాదవ్‌కు ఆరోగ్యశాఖామంత్రి పదవి కేటాయించడం పట్ల బిజెపి మండల అధ్యక్షులు నరసింహమూర్తి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఒక ప్రైవేటు హాల్‌లో బిజెపి నాయకులు కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజలందరికీ ప్రజారోగ్యం అందుబాటులోకి వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు, సత్యకుమార్‌యాదవ్ తన అనుభవంతో కేంద్రం నుండి అధిక నిధులు తీసుకొచ్చి రాష్ట్రంలోని పెండింగ్‌లో వున్న ఆసుపత్రులు, వైద్యకళాశాలలను పూర్తి చేసే విధంగా కృషి చేయాలని కోరారు. సత్యకుమార్‌యాదవ్‌కు వైద్యఆరోగ్యశాఖ కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నాగభూషణ, నరసింహమూర్తి, ఉపాధ్యక్షులు గోపాల్, జిల్లా నాయకులు బాబుప్రసాద్, హరీష్‌గుప్తా, డి.రాజు, అమర్, సీనియర్ నాయకులు శివదత్త, నాయకులు అశ్వర్థాస్, జి.శంకర్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి పిలుస్తోంది కార్యక్రమంపై ర్యాలీ


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**అమరాపురం, జూన్ 14 ప్రభాతవార్త**

మండలంలోని పి.శివరంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడి పిలుస్తోంది కార్యక్రమాన్ని గుడిబండ సిడిపిఒ పద్మావతి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒతో పాటు సూపర్‌వైజర్లు కమలమ్మ, అంగన్‌వాడి కార్యకర్తలు రామక్క, భాగ్యలక్ష్మి, కరియమ్మ, కావ్య, నాగరత్నమ్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిడిపిఒ పద్మావతి మాట్లాడుతూ 3 సంవత్సరాలు నిండిన చిన్నారులను తల్లిదండ్రులు అంగన్‌వాడి కేంద్రాల్లో చేర్పించాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వం అందిస్తున్న అంగన్‌వాడి సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గర్భవతులు, బాలింతలకు అందించే పౌష్టికాహారాన్ని సక్రమంగా తీసుకెళ్లి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం అంగన్‌వాడి కేంద్రాల ద్వారా చిన్నపిల్లలు, గర్భవతులు, బాలింతల క్షేమం కోసం పౌష్టికాహార లోపం లేకుండా వుండాలన్న లక్ష్యంతోనే ఈ కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఆమె వివరించారు. అనంతరం గ్రామంలో అంగన్‌వాడి పిలుస్తోంది అనే కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు.

## వలసలో కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ చేసిన సబ్ కలెక్టర్


అంగన్‌వాడి సెంటర్‌ను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

**అమరాపురం, జూన్ 14 ప్రభాతవార్త**

మండలంలోని వలస గ్రామంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలను పెనుకొండ సబ్‌కలెక్టర్ అపూర్వభరత్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మునిస్వామి, తహశీల్దార్ వెంకటసుబ్బయ్యలు సబ్ కలెక్టర్ వెంట పాల్గొన్నారు. వలస ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలను, అంగన్‌వాడి కేంద్రాలను పరిశీలించారు. అదేవిధంగా విద్యార్థులతో మాట్లాడుతూ పాఠ్యపుస్తకాలు, ఇతర మౌళిక వసతులతో పాటు పాఠశాలలోని సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా అంగన్‌వాడి కేంద్రాన్ని పరిశీలించి ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారంను బాలింతలు, గర్భవతులు, అంగన్‌వాడి కేంద్రానికి వచ్చే చిన్నారులకు సక్రమంగా అందించాలని ఆయన ఆదేశించారు. అనంతరం సచివాలయంతో పాటు హెల్త్ సెంటర్‌ను పరిశీలించారు. హెల్త్ సెంటర్ వద్ద అపరిశుభ్రంగా వుండడంతో పాటు ప్రజలకు సక్రమంగా వైద్య సేవలు అందడంలేదని సంబంధిత ఆరోగ్యశాఖ అధికారులను మందలించారు. ఈ ప్రాంతం నుండి అత్యధికంగా వైద్య సేవల కోసం ప్రజలు కర్ణాటకకు వెళుతున్నారని ప్రజలు సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇలానే కొనసాగితే తగు చర్యలు తప్పవన్నారు. అనంతరం వలసలోని ఎస్‌సి కాలనీలో సబ్ కలెక్టర్ పర్యటించి డ్రైనేజి వ్యవస్థలేని కారణంగా మురుగునీరు నిల్వ వుండడం చూసి తక్షణం మురుగునీరు లేకుండా డ్రైనేజి ఏర్పాటు చేయాలని, దోమల నివారణ చర్యలు చేపట్టాలని గ్రామ కార్యదర్శి ఈరన్నకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గిరియప్ప, ఇన్‌చార్జ్ విఆర్ఒ రవి, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల ఆస్తుల పరిరక్షణకు ప్రభుత్వం భద్రత కల్పించడం అభినందనీయం

- హర్షించిన న్యాయవాదుల సంఘం

**మడకశిర టౌన్, జూన్ 14 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రజల ఆస్తులకు ప్రభుత్వ పరిరక్షణ, భద్రత కల్పించే విధంగా గత ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి వారిలో నెలకొన్న అభద్రత తొలగించే విప్లవాత్మక నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని న్యాయవాదుల సంఘం పాలక కూటమి ప్రభుత్వాన్ని ప్రశంసలతో ముంచెత్తింది. ప్రజల ఆస్తుల పాలిట గొడ్డలి పెట్టులా మారిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు రద్దు చేయడాన్ని హర్షిస్తూ శు క్రవారం జూనియర్ సివిల్ కోర్టు ఆవరణంలో కూటమి ప్రభుత్వాన్ని అభినందిస్తూ అభినందన సభ ఏర్పాటు చేశారు. సభలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గోవిందరాజులు మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వం ప్రజల, రైతుల ఆస్తుల విషయంలో అభద్రత నెలకొనేలా తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టు (భూ హక్కు చట్టంను) నూతన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు పదవీ బాధ్యతలు చేపట్టగానే భూ హక్కు చట్టాన్ని రద్దు పరుస్తూ తామిచ్చిన హామీల్లో రెండవ సంతకం చేయడాన్ని న్యాయవాదులు హర్షిస్తున్నామన్నారు. సంఘం అధ్యక్షులు గోవిందరాజులు, సీనియర్ న్యాయవాదులు నారాయణ గౌడ్, రాధాకృష్ణలు మాట్లాడుతూ.. ప్రజల ఆస్తులకు భద్రత లేని ల్యాండ్ టైటిలింగ్ యాక్టును తీసుకురావడం అత్యంత జుగుప్సాకరం అన్నారు. అటు ప్రజలకు ఇటు రైతుల ఆస్తుల పట్ల గొడ్డలి పెట్టులా మారిన టైటిల్ లీడ్‌ను రద్దు పరచాలని వైకాపా అధికార పక్షాన్ని దృష్టికి తీసుకు వెళ్లిన అప్పటి పాలకులు నమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించిందన్నారు. ఈ నేపథ్యంలోని న్యాయవాదులు పోరాటాలకు పూనుకోవాల్సి వచ్చిందన్నారు. అప్పటి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు న్యాయ పోరాటం చేస్తున్న న్యాయవాదులకు సంఘీభావంగా నిలిచి నేడు అధికారంలోకి రాగానే భూ హక్కు చట్టాన్ని రద్దు పరుస్తానని హామీ ఇచ్చారని తెలిపారని చెప్పారు. నేడు ఆ మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి హోదాలో ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేయడం హర్షించ దగ్గ విషయమన్నారు. ఈ సమావేశంలో సెక్రెటరీత్రిలోక్, ట్రెజరర్ హనుమంతరాయుడు, ఫలారం లోకేష్, విజయ్‌భాస్కర్, గోపినాథ్, రఘునాథ్, శాస్త్రీ, దివాకర్, నాగరాజు, కృష్ణమూర్తి, కిష్టప్ప, నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ లైన్‌ను మార్చండి


విద్యార్థుల చేతులకు తగులుతున్న తీగలకు తాత్కాలిక ఏర్పాట్లు

**అగళి, జూన్ 14 ప్రభాతవార్త**

అగళి ఉన్నత పాఠశాలలో 11కెవి విద్యుత్ తీగలు చేతులకు తగిలే విధంగా ఉన్నాయని వాటిని పైకి లాగి శాశ్విత పరిష్కారం చూపాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.గత నాలుగైదు ఏళ్లుగా విద్యుత్ తీగలు విద్యార్థుల చేతికి తగులుతాయన్న విషయాన్ని ఈ ప్రమాదానికి హేతువులని పత్రికాల్లో ప్రకటిస్తే తాత్కాలికంగా ఆ తీగలను పైకి లాగారు కానీ ఇప్పటికి కూడా వాటి నుంచి ప్రమాదం పొంచి ఉందని ఆ విద్యుత్ తీగలను పాఠశాల ఆట స్థలంలో కాక ఇతర ప్రాంతాలకు మళ్లించే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## విద్యార్థులు పుస్తకాల పురుగులు కావాలి

- జడ్పిటిసి ఉమేష్


పుస్తకాలను పంపిణీ చేస్తున్న ఉమేష్

**అగళి, జూన్ 14 ప్రభాతవార్త**

విద్యార్థులు పుస్తకాల పురుగులై బాగా చదివితేనే మంచి భవిష్యత్తు ఉంటుందని జడ్పిటిసి ఉమేష్ అన్నారు. అగళి ఉ న్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ.. అన్నారు. చిరిగిన చొక్కానైనా తొడుక్కో.. ఒక పుస్తకాన్ని కొనుక్కో అన్న నినాదాన్ని కందుకూరి ఎప్పుడో చెప్పారని, ఆ విధంగా పుస్తకాలను చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలన్నారు. విద్యార్థులు లక్ష్యాలను పెట్టుకుని చదవాలన్నారు. ప్రభుత్వం స్టూడెంట్స్ కిట్ పుస్తకాలను పంపిణీ చేసింది. పుస్తకాలతోపాటు యూనిఫారం, షూలు, సాక్సులు, టైలతోపాటు మంచి భోజనం పెడుతుందని, కావున విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చంద్రశేఖర్‌నాయుడు మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత చదువులు చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం వరదరాజులు, నాయకులు షౌకతలిఖాన్, శివన్న, ఉపాధ్యాయులు ఉమేష్, విద్యా కమిటీ ఛైర్మన్ పాల్గొన్నారు.

## నేడు వీరభద్రస్వామి ఆలయం హుండీ లెక్కింపు

**లేపాక్షి, జూన్ 14 ప్రభాతవార్త**

లేపాక్షి దుర్గా వీరభద్రస్వామి దేవాలయంలో శనివారం హుండీ లెక్కింపు చేపడుతున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు హాజరు కావాలని ఆయన కోరారు.

## సత్యకుమార్ యాదవ్‌కు ఆరోగ్యశాఖ కేటాయించడం హర్షనీయం

**మడకశిర జూన్ 14 ప్రభాతవార్త**


సత్యకుమార్ యాదవ్‌ను సన్మానిస్తున్న చంద్రశేఖర్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన మంత్రి వర్గం లో ధర్మవరం నుండి ఎమ్మెల్యేగా గెలు పొందిన సత్యకుమార్ యాదవ్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమం వైద్య శాఖ మంత్రిగా కేటాయించ డం పట్ల కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంఛార్జ్ హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మవరం ఎమ్మెల్యేగా సత్యకుమార్ యాదవ్ రాజకీయ చరిత్రను తిరగరాసారని ఎన్డీయే కూటమి అభ్యర్థిగా ధర్మవరం నియోజకవర్గంలో పోటీచేసి అసాధారణ ప్రచారాన్ని నిర్వహించి అధిక మెజార్టీతో గెలుపొంది మంత్రి వర్గంలో స్థానాన్ని కైవసం చేసుకొన్నారని అన్నారు. వైద్యశాఖ మంత్రిగా సత్యకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్రం ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా రూపురదిద్దుకొంటుందని తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## వరదొస్తే వైబిహళ్ళికి రాకపోకలు బంద్


బ్రిడ్జి రిపేరి చేయిస్తున్న వైబి,హళ్లి జనార్ధన్‌రెడ్డి(పాతచిత్రం)

**మడకశిర జూన్ 14 ప్రభాతవార్త**

మడకశిర మండల పరిధిలోని వైబి హళ్ళిలో భారీ వర్షాలు పడితే వంకలు వాగులు పొంగి ప్రవహిస్తే వైబిహళ్ళి జలదిగ్బంధమవడమే కాకుండా వైబిహళ్ళి గ్రామానికి ఉన్న రహదారులన్నీ మూసుకుపోయి రాకపోకలు పూర్తిగా నిలిచిపోతాయి. వంకలు వాగులు దాటుతూ రాకపోకలు సాగించాలి. రెండేళ్లక్రితం నెల రోజులపాటు కురిసిన భారీ వర్షాలకు వాగలు వంకలు చెరువులు నిండి వంతెన మీదుగా వర్షం నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయి ఆగ్రామస్తులు ఎంత ఇబ్బందులు పడ్డారో వర్ణనాతీతం. సుమారు పదిరోజుల పాటు ఆ గ్రామం నుండి బయటికి రాలేక రవాణా సౌకర్యం లేక ప్రజలు నానా ఇబ్బందుల పడ్డారు. అప్పట్లో వైబి హళ్ళి గ్రామస్తుల ఇబ్బందులను గుర్తించిన ఆ గ్రామ నివాసి వైఎస్.జనార్ధన్‌రెడ్డి 2022 అక్టోబర్ నెల 23వతేదీ సొంత నిధులతో వంతెనకు మరమ్మత్తులు చేయించారు. ఆ మరమ్మత్తుల వల్ల ఇప్పటి వరకు ఎలాంటి ఇబ్బందులు కలుగలేదు. కానీ ఇప్పుడు భారీ వర్షాలు కురిస్తే రహదారులన్నీ జలమయమైతే రాకపోకలు ఎలా ప్రజలు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఇబ్బందుల నుండి బయట పడాలంటే వంతెన నిర్మాణం ఒక్కటే మార్గమని గ్రామస్తులు అంటున్నారు.

## మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డిపై బిజెపి నాయకులు ఫైర్


మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**ధర్మవరం రూరల్, జూన్ 14 ప్రభాతవార్త**

ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి మీ అవినీతి అక్రమాలు దౌర్జన్యాలు భరించ లేక విసుగెత్తిన ప్రజలు మిమ్మల్ని ఓడిస్తే ఓటమిని భరించలేక, ఈవిఎంలపై నింధలు వేస్తారా అంటూ బిజెపి నాయకులు ఫైర్ అయ్యారు. శుక్రవారంస్థానిక బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి ఈవిఎంలపై సామాజిక మాధ్యమాల్లో విమర్శించడంపై తగదని రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ధర్మవరంలో కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అరాచకాలు, ప్రజా వ్యతిరేక విధానాలు భరించలేక ప్రజలు తమ ఓటుతో బుద్ధిచెప్పారని తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ఈవిఎంలపై మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి అబాండాలు వేసి దిగజారడం సబబు క ఆదన్నారు. మిటమి విషయాన్ని పక్కనపెట్టి ప్రజలను మభ్య పెట్టడానికి మీరు చేస్తున్న మాయ మాటలు కట్టిపెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ గోపాల్‌రెడ్డి, సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షులు జింక చంద్రశేఖర్, సాకే ఓబులేసు, గుండా పుల్లయ్య, కొత్తకోట రవీందర్ రెడ్డి, జిల్లా కార్తిక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## కళాజ్యోతి మాజీ డైరెక్టర్ ఆకస్మిక మృతి

**ధర్మవరం రూరల్, జూన్ 14 ప్రభాతవార్త**


ఊకా అశ్వర్థనారాయణ (ఫైల్‌ఫోటో)

ధర్మవరం పట్టణంలోని కళాజ్యోతి మాజీ డైరెక్టర్ రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయుడు ఊకా అశ్వర్థనారాయణ శుక్రవారం ఆకస్మిక మృతి చెందారు. కళాజ్యోతి కార్యవర్గం ఆయన చేసిన సేవలు మరువలేనివని తెలియజేశారు. కళా జ్యోతి డైరెక్టర్లు సింగనమల రామకృష్ణ, జగ్గా వేణుగోపాల్, సుందరేషన్, రమేష్‌బాబు, పళ్లెం వేణుగోపాల్, పెద్దారెడ్డి, రాంప్రసాద్, మధుసూధన్, గూడూరు, మోహన్‌దాస్, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనంపాటించారు.

## విద్యుత్ షాక్‌కు గురైన రైతు మృతి

**కనగానపల్లి,జూన్ 14 ప్రభాతవార్త**

మండల పరిధిలోని తగరకుంట వద్ద శుక్రవారం విద్యుత్ షాక్‌కు గురై రైతు మృతి చెందాడు. పోలీసులు స్థానికుల వివరాల మేరకు రాప్తాడు మండలం భోగినేపల్లి గ్రామానికి చెందిన లక్ష్మన్న(58) సంవత్సరాలు, కనగానపల్లి మండలం


మృతి చెందిన రైతు లక్ష్మన్న

తగరకుంట గ్రామ తన గ్రామంలో గల ఆయన పొలంలో పొలం పనులు చేసుకుంటూ ఉండగా ప్రమాదవశాత్తు కరెంట్‌షాక్‌కు గురై చనిపోయాడు. మృతునికి భార్య ఈశ్వరమ్మ, కొడుకు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. మృతుడు వ్యవసాయంతోపాటు కూలి పనులు చేసుకుని కుటుంబాన్ని పోషించుకునేవారు బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అనుమానాస్పదస్థితిలో కార్మికుడు మృతి

**హిందూపురం టౌన్, జూన్ 14 ప్రభాతవార్త**

హిందూపురం పారిశ్రామికవాడలోని ఓ పరిశ్రమలో శుక్రవారం అనుమానాస్పద స్థితిలో లక్ష్మినారాయణ (45) అనే కార్మికుడు మృతి


మృతి చెందిన లక్ష్మినారాయణ

చెందాడు. హిందూపురం రూరల్ చెవులూరి గ్రామానికి చెందిన లక్ష్మినారాయణ పరిశ్రమలో నిధులు నిర్వహిస్తున్నాడు. విధి నిర్వహణలో వుండగా మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతునికి భార్య గంగమ్మ, కుమారుడు, కుమార్తెలు వున్నారు. జరిగిన ఘటనపై బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు అప్‌గ్రేడ్ పోలీసుస్టేషన్ సిఐ శ్రీనివాసులు తెలిపారు.

## రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌ను కలిసిన జిఎం శేఖర్

**గోరంట్ల జూన్ 14 ప్రభాతవార్త**


శుభాకాంక్షలు తెలుపుతున్న జిఎం శేఖర్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవైద్య ఆరోగ్యశాఖ మంత్రి ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్‌ని విజయవాడ లో వారి స్వగృహంలో శ్రీసత్యసాయి జిల్లా బిజెపి అధ్యక్షుడు జిఎం శేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిఎం శేఖర్ మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గ ప్రజలు అదృష్టం చేసుకున్నారని ప్రజా సేవకుడు సత్యకుమార్ ను గెలిపించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అయితే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సత్యకుమార్ సేవలకు గుర్తించి ధర్మవరం నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలకు కూడా సేవలు అందించాలని ఆద్దేశ్యంతో మంత్రి వర్గంలో స్థానం కల్పించడం పట్ల మంత్రి సత్యకుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## రక్తదానం చేయండి ప్రాణాలు కాపాడండి


సమావేశంలో మాట్లాడుతున్న మాజి ఎంపి నిమ్మల

**గోరంట్ల జూన్ 14 ప్రభాతవార్త**


రక్తదానం చేస్తున్న టిడిపి నాయకులు

రక్తదానం చేయండి ఆపదలో ఉన్నవారు ప్రాణాలు కాపాడండి అంటూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులె మాజి ఎంపి నిమ్మల కిష్టప్ప పేర్కొన్నారు. శువ్రాకరం గోరంట్ల పట్టణంలోని సాయిశ్రీధర్ మెడికల్ స్టోర్ వద్దగల సాయి స్పందన క్లినిక్ నందు వరల్డ్ బ్లడ్ డోనర్ డే సందర్భంగా వార్డు సభ్యులు టిడిపి సీనియర్ నాయకులు నాగరజు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి ఆదేశాల మేరకు నిర్వహించారు.ఈ సందర్భంగా హిందుపురం రక్త సేకరణ మరియు రవాణా వాహనం ప్రభుత్వ ఆసుపత్రి నుండి వచ్చిన బిసిటివి సిబ్బంది సాయితేజ సోమశేఖర్ వీరాంజనేయులు పెనుకొండ సిటిలో నందకుమార్ వీరాలు రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన 60 మందికి రక్త సేకరించారు.రక్తదాన శిబిరాన్ని రఇబ్బన్ కత్తిరించి మాజి ఎంపి నిమ్మల కిష్టప్ప,మాజి సర్పంచ్ చంద్రశేఖర్‌లు ప్రారంభించారు.ఈ సందర్భంగా నిమ్మల కిష్టప్ప మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వార్డు సభ్యులు నాగరాజు మంత్రి ఎస్ సవిత ఆదేశాల మేరకు మెగారక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం నాగరాజు ఆధ్వర్యంలో మాజి ఎంపి నిమ్మల కిష్టప్పతో పాటు మాజి సర్పంచ్ నిమ్మల చంద్రశేఖర్ పట్టణ కన్వీనర్ కక్కల రఘునాథ్‌రెడ్డి,టిడిపి సినియర్‌నాయకులు బాలకృష్ణచౌదరి. సుబ్రహ్మణ్యం.మాజి సర్పంచ్ నరేష్ కూమార్,చాకల రామచంద్ర లకు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో దివాకర్,చిన్న తిమ్మప్ప,అమానుల్లా, రాజు,నాయక్, సాయిశ్రీకర్, మెడికల్ స్టోర్ శివ,అంజి ప్రసాద్,మహేష్, హంపయ్య,డాక్టర్ వినోద్‌కుమార్, బాబునాయక్,శివ శ్రీనివాస్,కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కంది విత్తనాలు పంపిణీ


రైతులకు కంది విత్తనాలు పంపిణీ చేస్తునన దృశ్యం

**గుడిబండ, జూన్ 14 ప్రభాతవార్త**

గుడిబండ మండలంలోని రైతులకు కంది విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి వీరనరేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలానికి 40 క్వింటాళ్ల సబ్సిడి కంది విత్తనాలు అందుబాటులో ఉన్నాయని అవసరమైన రైతులు రైతు భరోసా కేంద్రంలో నమోదు చేసుకోవాలని సూచించారు. నాలుగు కిలోల కంది విత్తనం ప్యాకెట్ ధర 392 రూపాయలతో ప్రభుత్వం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ పంపిణీ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్లు సంధ్యారాణి, నరసింహమూర్తి, ప్రసన్న కుమార్, నాగవేణి, రమేష్ తదితర అధికారులతోపాటు రైతులు పాల్గొన్నారు.

## అరుణాచలం గిరి ప్రదక్షణ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోండి

**ధర్మవరం రూరల్, జూన్ 14 ప్రభాతవార్త**

ఏపిఎస్‌ఆర్‌టిసి వారు గ్రామీణ పట్టణ ప్రాంత వాసులకు శుభవార్త అందిస్తోంది. తమిళనాడు రాష్ట్రంలో తిరువణ్ణామలైలో వెలసిన ఉన్న అరుణాచలేశ్వరుని పౌర్ణమి సమయంలో శివభక్తులు గిరి ప్రదక్షిణ చేసుకోవడానికి ఏపిఎస్‌ఆర్‌టిసి వారు సదావకాశాన్ని క ల్పిస్తోంది. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 21వ తారీఖు ఉదయం 6 గంటలకు ధర్మవరం నుంచి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు బయల్దేరి 22 తారీఖున కాణిపాకం గోల్డెన్ టెంపుల్ మ ఈదుగా అరుణాచలం గిరి ప్రదక్షణ దర్శనార్థం ఉంటుందని ఆయన తెలిపారు. ఒక మనిషికి రానుపోను చార్జీ 1400 రూపాయలు మాత్రమేనని అరుణాచల గిరి ప్రదక్షిణ చేసుకు అరుణాచలం గిరి ప్రదర్శన అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సీట్లు రిజర్వ్‌సైతం చేసుకోవచ్చని డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. మరిన్ని వివరాలకు 6303151302, 9959225859 నెంబర్లు సంప్రదించాలని ఆయన కోరారు.

## నస నకోటలో పట్టపగలే చోరీ

**రామగిరి, జూన్ 14 ప్రభాతవార్త**

మండలంలోని నసనకోట గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం ఓ ఇంటిలో చోరీ జరిగింది. నసనకోట గ్రామానికి చెందిన మాల రామాంజినేయులు మాట్లాడుతూ.. నా ఇళ్లు గ్రామ చివరన ఉంది. మ ధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంటికి తాళం వేసి ఆయన బస్టాండ్‌కు వెళ్లారు. ఇది గమనించిన గుర్తు తెలియని దొంగలు ఇంటి తాళం పగలగొట్టి లోపలికి వెళ్లి బీరువాలో ఉన్న రూ.1.80 లక్షలు, రెండు తులాల బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లారు. దీనిపై రామగిరి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ వెంకటేశ్వర్లు సంఘటనా స్థలానికివెళ్లి వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. అయితే ఎ ప్పుడు జరగని దొంగతనాలు పట్టపగలే జరగడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. బాధజతుడు ఈ మద్యను ద్వాక్రా సంఘం రుణం తీసుకున్న డబ్బులు, భార్య కూలీ పనులకు వెళ్లి పొదుపు చేసుకున్న డబ్బులు ఉన్నాయన్న విషయం తెలుసుకునే ఈ చోరీకి పాల్పడి ఉంటారని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# జనజీవన మరియు వాసన్ సంస్థ ఆధ్వర్యంలో వ్యవసాయ రైతు సంఘాల అవగాహన సదస్సు

నల్లచెరువు, జూన్ 14, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని గ్రామ మండి కేంద్రం నందు శుక్రవారం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ పిఎస్ఆర్ పరివర్తాన్ వారి ఆర్థిక సహకారంతో వాసన్ సంస్థ ఆధ్వర్యంలో వ్యవసాయ రైతు సంఘాలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర భంగా హెడిఎఫ్‌సి బ్యాంక్ క్లస్టర్ మేనేజర్ తారక రామారావు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ప్రకృతి వ్యవసాయ పద్దతుల ద్వారా పండించిన ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేసి అట్టి ఉత్పత్తుల విక్రయాల ద్వారా ఔత్సాహికులు, రైతులు అధిక ఆధాయాలను పొందుటకు ప్రాసెసింగ్ యూనిట్లు మరియు పంటలలో కషాయాలు వినియోగపు ప్రోత్సహకముగా అవసరమగు పనిముట్లు, మహిళా సంఘాలకు గ్రామాలల్లో చిరుతిండ్ల తయారీ, అమ్మకం ద్వారా వారి జీవనోపాధి మెరుగు అవసరమగు యాంత్రాలు, వ్యవసాయ కార్యక్రమాలలో దున్నకం, పంట రవాణాకు అవసరమగు ట్రాక్టర్ అనుసంధాన యంత్రాలు,రోటార్, ట్రాలీ, విత్తన కేంద్రాలకు అవసరమైన తేమశాతం, బరువు చూచు పరికరాలు, పశువుల దాన తయారీ యంత్రములు, వేరుశనగ డికర్ట్, కేటార్ మరియు నూనే గానుగ యంత్రాలను హెచ్‌డిఎఫ్ సిఎస్ఆర్ పరివర్తన్ ఆర్థిక సహకారంతో నల్లచెరువు, అమడగూరు మండలాల్లో 49 మందికి ఆయా పనిముట్లు అందించడం జరిగిందని, ఈ కార్యక్రమం నందు ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి రైతులకు దేశీయ విత్తనాలను మరియు ప్రకృతి వ్యవసాయ పద్దతుల్లో పండించిన పంటలను గ్రామస్తులు వారే పండించుకుని వారి ఇంటి అవసరాలకు వాడుకొని మిగితా ఉత్పత్తులను మార్కెటింగ్ చేయుట, అట్టి రైతులకు సేంద్రీయ ధృవీకరణ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వ్యాపార అధికారి వినోద్, కదిరి డివిజన్ వ్యవసాయ అధికారి సత్యనారాయణ, నల్లచెరువు మండల వ్యవ సాయ అధికారి భారతి, ఉద్యానవన అధికారి లావణ్య, ఏపియం రవీం ద్ర, ఏఎ యం గోపాల్, ఆదర్శ ఎఫ్‌పిఓ అధ్యక్షులు అరుణమ్మ, నల్లచెరువు జనజీవన ఎఫ్‌పిఓ అధ్యక్షులు శివన్న, వాసన్ సంస్థ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ రైతులు, ఔత్సాహిక వ్యాపారవేత్తలు పాల్గొనడం జరిగింది.



మాట్లాడుతున్న హెచ్‌డిఎఫ్ క్లస్టర్ మేనేజర్ తారక రామారావు

## అద్వాన స్థితిలో ఉన్న రోడ్డుకు సొంత నిధులతో మరమ్మత్తులు

### - పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్న అధికారులు

నల్లచెరువు, జూన్ 14, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం, మండల అభి వృద్ధి కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, లైబ్రరీ ఉన్న రహదారిలో రోజూవారి అధికా రులు, పాధచారులు రద్దీగా ఉన్న రహదారి కొద్దిపాటి వర్షానికి అద్వాన స్థితిలో గుంతలు అవ్వ డంతో అధికారులు పట్టీపట్ట నట్లు వ్యవహరిస్తూ నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఈ విషయమై స్థానిక తెలు గుదేశం పార్టీ యువ నాయకులు సద్దపల్లి సుబహాన్, ఫయాజ్‌లు సొంతనిధులతో తమ వంతు సహాయంగా జేసిబి సహాయంతో గుంతలకు మట్టి తోలి రహదారి మరమ్మత్తులు చేయడం జరిగింది. వీరి దాతృత్వానికి గ్రామ ప్రజలు అభినందించారు.



జేసిబి సహాయంతో మట్టితో గుంతలు చదును చేస్తున్న దృశ్యం

## ఇసుక ట్రాక్టర్ సీజ్

పుట్లూరు, జూన్ 14 ప్రభాతవార్త మండలంలోని ఎ.కొండా పు రం గ్రామం వద్ద అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు ఎస్ఐ హేమాద్రి తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు జరిపి ఇసుక తరలిస్తున్న పెద్దపప్పూరు మండలానికి చెందిన నాగేంద్ర అనే వ్యక్తిని అరెస్ట్ చేసి ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



సీజ్ చేసిన ఇసుక ట్రాక్టర్

## గ్రామస్తులతో సమావేశమైన సిఐ

యల్లనూరు, జూన్ 14 ప్రభాతవార్త యల్లనూరు మండల కేంద్రంలోని ప్రజలతో శుక్రవారం సిఐ సుబ్రమణ్యం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నిక ల్లో ఎలాంటి గొడవలు జరగకుండా ప్రశాంతంగా జరిగేందుకు సహకరించడం పట్ల ఆయన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. ఇలాగే ముమ్ముందు ఎలాంటి గొడవలు, ఘర్షణలకు పాల్పడకుండా ప్రశాంతంగా వుండాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ సంపత్, సిబ్బంది పాల్గొన్నారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న సిఐ సుబ్రమణ్యం

## ఘనంగా ప్రపంచ రక్త దాతల దినోత్సవం



సన్మానిస్తున్న దృశ్యం



కార్యక్రమానికి హాజరైన ట్రస్టు సభ్యులు తదితరులు

అనంతపురం అర్బన్, జూన్ 14 ప్రభాతవార్త ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా అనంత రెడ్ డ్రాప్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనంత రక్తదాతల ప్రోత్సాహం ఆత్మీయ అభినందన కార్యక్రమం హిందీ సేవా సదన్ మహా విద్యాలయ ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ రచయిత, ఎస్ఎస్‌బిఎన్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ రమేష్ నారాయణ, నగర డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, మెడికల్ కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.పరదేశీ నాయుడు, సాయిట్రస్ట్ అధ్యక్షులు విజయసాయి పాల్గొని రక్తదాన ప్రాముఖ్యత గురించి, రక్తదాన ఆవశ్యకత గురించి మాట్లాడుతూ.. రక్తదాతల సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా అనంత రెడ్‌డ్రాప్స్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం అని ప్రశంసించారు. కార్యక్రమంలో భాగంగా రక్తదాన సేవలు అందించిన రక్తదాతలను, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను గౌరవిస్తూ, జ్ఞాపికలను బహుకరించి, సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం నిర్వహణలో ట్రస్ట్ చైర్మన్ సర్దార్‌వలి, ట్రస్టు లీగల్ అడ్వైజర్ రాజు ట్రస్ట్ సభ్యులు శేఖర్, షారుఖ్, పవన్ సాయి, మహ్మద్, ఎంఎస్.రాజు, నవీన్, సాధిక్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రక్తదాతలు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరై కార్యక్రమంలో విజయవంతం చేసిన, ముఖ్య అతిథులకు, దాతలకు రక్త దాతలకు, స్వచ్ఛంద సంస్థల మిత్రులకు, ట్రస్ట్ సభ్యులకు క ఆర్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

## అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు

పుట్లూరు, జూన్ 14 ప్రభాతవార్త మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన మిద్దెల చిన్నసిద్దయ్య అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ హేమాద్రి తెలిపారు. మండలంలోని కడవకల్లు గ్రామానికి చెందిన మిద్దెల చిన్నసిద్దయ్య ఇదే గ్రామంలోని ఎస్‌సి కాలనీకి చెందిన జయలలిత అనే మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ బూతులు తిట్టాడని మహిళ ఫిర్యాదు మేరకు అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## సత్యకుమార్ యాదవ్‌కు ఆరోగ్యశాఖ కేటాయింపుపై హర్షం

కదిరి, జూన్ 14 ప్రభాతవార్త రాష్ట్రంలో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ధర్మవరం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన బిసి సామాజిక వర్గానికి చెందిన సత్యకుమార్ యాదవ్‌కు మంత్రి వర్గంలో ఆరోగ్యశాఖ కేటాయించడం పట్ల బిజెపి కిసాన్ మోర్చ ఆర్గానిక్ సెల్ స్టేట్ కన్వీనర్ చింత శరత్‌కుమార్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సత్యకుమార్ యాదవ్‌కు శుక్రవారం విజయవాడలో శరత్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్య కర్తలు పూల బొకేను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శరత్‌కు మార్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో పేదప్రజలందరికీ ప్రజారోగ్యం అందు బాటులోకి వచ్చే విధంగా కృషి చేయాలనికోరారు. సత్యకుమార్ ఢిల్లీ లో ఉన్న సంబంధాలతో కేంద్రం నుంచి అధిక నిధులు తీసుకొచ్చి ఆంధ్రప్ర దేశ్ లో పెండింగ్‌లో ఉన్న వైద్యశాలలు, వైద్య కళాశాలలు పూర్తి చేసే విధంగా కృషి చేయాలనికోరారు. బిజెపి ఎమ్మెల్యేకి వైద్య ఆరోగ్యశాఖ కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు.



మంత్రికి పూల బొకేను అందజేస్తున్న శరత్‌కుమార్‌రెడ్డి

## అంగన్‌వాడీ కేంద్రాల్లోనే ఎల్‌కేజీ ప్రారంభించాలంటూ కార్యకర్తల ఆందోళన

బళ్లారి, జూన్14, ప్రభాతవార్త; అనేక సంవత్సరాలుగా పిల్లల ఆలనా పాలనా, ఆరోగ్య సంరక్షణ, అక్షరాభ్యాసంతో పాటు ప్రభుత్వ కుటుంబ యోజన ద్వారా ఉత్తమ సమాజ నిర్మాణ కార్యంలో సేవలం దిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాల్లోనే రాష్ట్ర ప్రభుత్వం ఎల్‌కేజీ, యూకేజీ తరగతుల్ని ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది అంగన్‌వాడీ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. సీఐటీయూ, ఏఐటీయూసీ కార్మిక సంఘాల నేతృత్వ ంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్ల ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరవధిక ప్రతిఘటన ప్రదర్శనలో పాల్గొని అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కళ్యాణ కర్ణాటక ప్రాంతంలోని జిల్లాల్లో 1000కి పైగా ఎల్‌కేజీ, యూకేజీ తరగతుల్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంబి ంచారని, తమ అంగన్‌వాడీ కేంద్రాల్లో తొలుత ఎల్‌కేజీ ప్రారంభిస్తామని చెప్పిన ప్రభుత్వం మాట మార్చి ప్రభుత్వ స్కూళ్లల్లో ఎల్‌కేజీ తరగతుల్ని ప్రారంభించడం వల్ల అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లల సంఖ్య తగ్గిపోతుందని, తద్వారా అంగన్‌వాడీ కేంద్రాలకు రేషన్ సరఫరా నిలిచిపోతుందని, ఇక తమ సేవలు కూడా రద్దు చేసే ప్రమాదం ఉన్నదని ఆరోపించారు. అంగన్‌వాడీ కార్యకర్తలతో సంప్రది ంచకుండా ప్రభుత్వం హఠాత్తుగా ఎల్‌కేజీ, యూకేజీ తరగతుల్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభించి, పిల్లలకు బోధించేందుకు ప్రత్యేక అతిథి ఉపాధ్యా యుల్ని నియమించారని, యేళ్ల తరబడి తాము పిల్లల ఆలనాపాలనా చూస్తున్నామని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఈ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేసిన వారు అంగన్‌వాడీ కేంద్రాల్లోనే ఎల్‌కేజీ, యూకేజీ తరగ తులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, పిల్లలకు అవసరమయ్యే యూనిఫాం, షూష్, బ్యాగులు, పాఠ్య పుస్తకాలను అంగన్‌వాడీలకు సరఫరా చేయాలని చెప్పారు. తమకు న్యాయం దక్కేంతవరకు నిరవధిక ధర్నా ప్రద ర్శన కొనసాగిస్తామని, అంతవరకు అంగన్‌వాడీ కేంద్రాలను బంద్ చేస్తామని తెలిపిన వారు, మొబైల్ ఫోన్‌లలో పోషణ్ అభియాన్ ట్రాక్ వివరాలు ఇచ్చేదిలేదని, మాతృ వందన, భాగ్యలక్ష్మి,, వ్యాధినిరోధక టీకాల కార్యక్రమం లాంటి కార్యాలను నిలిపివేసి ఆందోళనలో పాల్గొంటున్నట్లు చెప్పారు. కళ్యాణ కర్ణాటక ప్రాంతాల్లోని ఏడు జిల్లాల్లో తాలూకా, జిల్లా కేంద్రాల వద్ద తాము ప్రతిఘటన చేపడుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో సుమారు 70 వేల అంగన్‌వాడీ కేంద్రాలు పనిచేస్తున్నట్లు, గర్భిణీ మహిళ లకు, బాలింతలకు, పిల్లలకు సేవలందిస్తున్న తమకు ఎల్‌కేజీ, యూకేజీ తరగతుల నిర్వహణకు బాధ్యత అప్పగించాల్సిందిపోయి స్కూళ్లలో ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం ఏమిటనని ప్రశ్నించారు. అంగన్ వాడీ కేంద్రాలను బలోపేతం చేసి అభివృద్ధిపరచాల్సిన బాధ్యత ప్రభుత్వా నికి ఉన్నదన్నారు. ప్రతిఘటనలో ఏఐటీయూసీ నాయకులు ఏఆర్ఎం ఇస్మాయిల్, హెచ్.ఎ.ఆదిమూర్తి తదితర వందలాది మంది అంగన్‌వాడీల సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



డి.సి. కార్యాలయం వద్ద ప్రతిఘటన చేపట్టిన అంగన్‌వాడీ కార్యకర్తలు

## స్వచ్ఛంద రక్తదానానికి ప్రతిఒక్కరూ ముందుకు రావాలి

### - ప్రపంచ రక్తదాతల దినోత్సవం ఆచరణ కార్యక్రమంలో డీహెచ్‌ఓ డాక్టర్ వై.రమేష్‌బాబు

బళ్లారి, జూన్14, ప్రభాతవార్త; రక్తదానం అనేది అమూల్యమైనది. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలి. రక్తదానం ద్వారా తోటి మనుషుల ప్రాణాలు కాపాడేందుకు దోహద పడు తుందని జిల్లా ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖాధికారి (డీహెచ్‌ఓ) డాక్టర్ వై.రమేష్‌బాబు పిలుపునిచ్చారు. రాష్ట్ర ఎయిడ్స్ ప్రివెన్షన్, కర్ణాటక రాష్ట్ర బ్లడ్ డొనేషన్ పరిషత్, జిల్లా ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ, జిల్లా రక్త సురక్షత సమితిల సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా నగరంలోని సరళాదేవి సతీష్ చంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన జాగృతి జాతాను ప్రారంభించి మాట్లాడారు. ఏదేని సందర్భంలో ప్రాణపాయంలో ఉన్న మనుషులకు ప్రాణం కాపాడేందుకు 18 యేళ్ల పైబడిన ఆరోగ్యవం తులైన వారందరూ తప్పకుండా స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముం దుకు రావాలన్నారు. కాలేజీ సభాభవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని జిల్లా క్షయరోగ నిర్మూలనాధికారి డాక్టర్ ఇంద్రాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె రక్తదానం చేయ డం ద్వారా తిరిగి శుద్ధమైన రక్తాన్ని మన శరీరంలో ఉత్పత్తి చేయబ డుతుందని, కావునా అర్హులైన వారు తప్పకుండా రక్తదానం చేసి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని చెప్పారు. గర్భిణీలకు, ప్రమాదానికి గురైన వారికి, రక్త కేన్సర్‌తో బాధ పడుతున్న వారికి, ఇతర రోగాలబారిన పడిన రోగులకు రక్తం ఆవశ్యకత ఉంటుంది. తప్పనిసరిగా తమ రక్తాన్ని దానం చేయడం ద్వారా ఇతరుల ప్రాణం కాపాడాలని, ఒక బాధ్యతగా ఈ కార్యాన్ని చేపట్టాలని వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మంజునాథ్‌రెడ్డి తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అధికంగా రక్తదానం చేసిన వ్యక్తుల్ని ఈ సందర భంలో సన్మా నించారు. వారిలో సుభాష్‌సింగ్ 90 సార్లు, రాజేంద్రరెడ్డి 60 సార్లు, హొన్నూరుసాబ్ 58 సార్లు, దాదాపీర్ 52 సార్లు, సంపత్‌కుమార్ 50 సార్లు, రాఘవేంద్ర 42 సార్లు, గోపన్న 38 సార్లు, రాము 35 సార్లు రక్తదానం చేయగా, వీరందరినీ సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంలో డాక్టర్ పల్లవి, డాక్టర్ అబ్దుల్లా, జిల్లా ఆర్‌సీహెచ్ అధికారి డాక్టర హనుమంతప్ప, జిల్లా ఆరోగ్యశిక్షణాధికారి ఈశ్వర్‌హెచ్ దాసప్ప, డీహెచ్‌ఓ కార్యాలయం సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జాతా ప్రారంభిస్తున్న డీహెచ్‌ఓ డాక్టర్ వై.రమేష్‌బాబు

# కర్ణాటక వార్తలు

## బాగలకోట జిల్లాలో విస్తారంగా వానలు : గ్రామాలకు తరలివస్తున్న ప్రజలు

బాగలకోట,జూన్14,ప్రభాతవార్త ప్రతినిధి : కర్ణాటకలో ఈసారి ముంగారు వానలు ముందుగానే ప్రవేశించి వివిధ జిల్లాల్లో విస్తారంగా వానలు కురుస్తుండటంతో ఉత్తరకర్ణాటకలోని బాగలకోట జిల్లాలో పచ్చదనం కళ్లకు ఆనందాన్నికలిగిస్తోంది.నిరుడు ఈజిల్లాలో భీకరమైన కరువు ఏర్ప డటంతో అనేకచోట్ల గ్రామాల నుంచి ప్రజలు పట్టణాలకు వలసలు వెళ్లారు. ఈఏడాది ముందుగానే వానలు కురుస్తుండటంతో జిల్లాలోని అన్ని తాలూ కాల్లో వ్యవసాయ పనులు ముమ్మరం అయ్యాయి.దీంతో పట్టణాల్లో కూలిప నులు చేసుకుంటున్న గ్రామస్తులు తిరిగి తమగ్రామాలకు వస్తున్నారు. గ్రామాల్లోనే పనులు లభించటంతో అక్కడికే మరలిపోతున్నారు.శుక్రవారం బాగలకోట జిల్ల ఇలకల్,పట్టదకల్లు ప్రాంతాల్లోని పరిసర గ్రామాల్లోకి సిటీల నుంచి పెద్దఎత్తున తరలివచ్చి తమ తమ పొలాలను శుభ్రం చేస్తూ కనిపిం చారు. వ్యవసాయ పనుల్లో గ్రామస్తులు మునిగిపోయారు.ఈజిల్లాలో ముంగారు సమయంలో వానలు కురిసినందువలన మొక్కజొన్న, సజ్జ. మిరపకాయలు. చెరకు పంటల సాగుపట్ల రైతులు పొలం పనుల్లోకి దిగారు.

## ఈవెంట్ మేనేజర్‌కు ప్రాణబెదిరింపులు : కేంద్ర మంత్రి సోమణ్ణ కుమారుడిపై కేసు దాఖలు :

బెంగళూరు,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి : స్థానిక సంజయ్ నగర్‌లో నివాసం ఉంటున్న తృప్తి అనే ఈవెంట్ మేనేజర్ కుటుంబాన్ని బెదిరించిన కేంద్ర మంత్రి సోమణ్ణ తనయుడు అరుణ్ సోమణ్ణపైన ఎఫ్ఐఆర్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశించటంతో శుక్రవారం అతడిపైన బెంగళూరు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.వివరాల్లోకి వెళితే అరుణ్ సోమణ్ణ గోవిందరాజునగర్ ప్రాంతంలో ఒక ఈవెంట్‌ను నిర్వహించేందుకు సంజయ్ నగర్‌కు చెందిన తృప్తి హెగడె దంపతులకు ఈవెంట్ ఆర్డర్ ఇచ్చారు.దీనిని సకాలంలో సదరు ఈవెంట్ మేనేజర్ ఏర్పాటుచేసినా కూడా జరిగిన కార్యక్రమంలో తప్పులు జరిగాయంటూ అరుణ్‌సోమణ్ణ సదరు మేనేజర్‌కు డబ్బు ముట్టజెప్పటంలో జాప్యం చేశారు.దీనిని అడిగేందుకు వెళ్లిన మహిళ మేనేజర్‌ను నిందించి వేధించారని ఆరోపణలు వచ్చాయి.ఈమేరకు ఈవెంట్ మేనేజర్ తనకు న్యాయం చేయాలంటూ కోర్టును ఆశ్రయించటంతో బెంగళూరు కోర్టు శుక్రవారం సదరు అరుణ్‌సోమణ్ణపై ప్రాథమిక దర్యాప్తు నివేదికను దాఖలు చేయాలని సూచించింది.

## కర్ణాటకలో పచ్చదనం పెంపునకు పాఠశాల విద్యార్థుల చేత 2లక్షల మొక్కలు నాటాలి :

బెంగళూరులో శుక్రవారం బాలభవన్‌లో ప్రపంచ పరిసర దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న బెంగళూరు అభివృద్ధి శాఖ మంత్రి డికె.శివకుమార్ చెప్పారు.ఆయన శుక్రవా రం బెంగళూరు బాలభవన్‌లో జరిగిన ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్ర మంలో మా ట్లాడారు.మొక్కలు పెంచటంలో పాఠశాల విద్యార్థులను మమేకం చేసేందుకు సర్కారు కొత్త కొత్త కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. నిరుడు పాఠ శాల విద్యార్థులు వివిధ పాఠశా లల వద్ద 58వేల మొ క్కలు నాటారు.ఈఏడాది వివిధ పాఠశాలల ఆవరణ లో రెండులక్షల మొక్క లను నాటేందుకు సర్కారు ఆయా స్కూల్ల మేనేజిమెంట్లతో ఒప్పందం చేసుకోనుందని చెప్పారు.నాడప్రభు కెంపేగౌడ బెంగళూరు నిర్మించేటపుడు ఇక్కడ చల్లదనం కాపాడేందుకు పెద్దఎత్తున మొక్కలు నాటించారని చెప్పా రు.గతంలో బెంగళూరులో దినసరి ఉష్ణోగ్రత 28డిగ్రీలకు మించి ఉండేది కాదన్నారు. అపరిమితమైన నగరీకరణ వలన బెంగళూరు కాంక్రీట్ అడవిగా మారటంతో ఇపుడు నిత్యం 36డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పెరు గుతున్నా యని చెప్పారు.బెంగళూరు నగరానికి గత వైభవాన్ని తెచ్చేందుకు బ్రాండ్ బెంగళూరు కార్యక్రమం అమలు చేస్తున్నామని చెప్పారు.దీంట్లో నగర ప్రజ లు భాగస్వాములై నగర పచ్చదనం పెంపునకు తమ వంతు సాయం అందించాలని కోరారు.బెంగళూరులో పచ్చదనం పెంపు కోసం 410కోట్ల రూపాయలను కేటాయించినట్లు మంత్రి చెప్పారు.వివిధ విభాగాల్లో పచ్చద నం పెంపునకు అందరూ సహకరించాలని కోరారు. బెంగళూరు నగరంలో పచ్చదనం కోసం ఇక్కడి నివాసులు తమ ఇళ్ల ఆవరణలో పూలమొక్కల పెంపకం ఇతర అలంకరణ మొక్కలు పెంపకం చేస్తున్నారు.ఈ సంప్రదాయం కొనసాగా లన్నారు.కర్ణాటక పచ్చదనం తగ్గిపోవటంతో నిరుడు 225తాలూకాల్లో కరువు వచ్చింది.అయినా రైతులు గుండెనిబ్బరంతో వాటిని ఎదుర్కొని ఈ ముం గా రు సీజనులో మళ్లీ పంటల సాగుకు సిద్దపడ్డారు. రైతులకు భూమాతాపైన ఉన్న మమకారమే పచ్చదనం పెంపునకు కారణమని చెప్పారు.గ్రామీణ కర్ణాటక ప్రాంతంలో విద్యార్థి నులకు విద్యను కల్పించేందుకు సర్కారు ఈఏడాది అన్ని ప్రాంతాల్లో సుమారు రెండువేలు కర్ణాటక పబ్లిక్ శాలలను తెరవ నుందని చెప్పారు.



మొక్కలు నాటుతున్న దృశ్యం

## ఫోక్సో కేసులో మాజీ సిఎం యడ్యూరప్ప నిరీక్షణా జామీను మంజూరు చేసిన హైకోర్టు:

బెంగళూరు,జూన్14,ప్రభాతవార్త ప్రతినిధి : పోక్సో కేసులో మాజీ సిఎం యడ్యూరప్పకు తాత్కాలిక ఊరట లభించింది.బెంగళూరు సిఐడి పోలీసులు ఈయన అరెస్టు కోసం రంగం సిద్దం చేయగా యడ్యూరప్ప తనకు నిరీక్షణా జామీను కావాలంటూ శుక్రవారం హైకోర్టుకు అర్జీ పెట్టుకున్నారు.ఈకేసును విచారణ జరిపిన న్యాయమూర్తి కృష్ణదీక్షిత్ యడియూరప్పకు బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలు ప్రకటించారు.కేసును రెండువారాలపాటు వాయిదా వేశారు.ఈ సమయంలో సిఐడి పోలీసుల ముందు విచారణకు యడ్యూరప్ప హాజరుకావాలని కోర్టు ఆదేశించింది.ఈనెల 17న సిఐడి విచారణకు హాజరు కావాలి.ఆలోగా యడ్యూరప్పను అరెస్టు చేయకూడదని కోర్టు కోరింది.

## బెంగళూరు జవహర్‌బాలభవన్ అధ్యక్షుడుగా బిఆర్.నాయుడు నియామకం :

బెంగళూరు,జూన్14,ప్రభాతవార్త ప్రతినిధి : నగరంలోని జవహర్ బాలభవన్‌కు కొత్త అధ్యక్షుడిని సర్కారు నియమించింది.ఈమేరకు కర్ణాటక ప్రభుత్వం శుక్రవారం బెంగళూరులోని వసంతనగర నివాసి బిఆర్.నాయుడును కొత్త అధ్యక్షుడిగా నియమించి ంది. ఈయన కాంగ్రెస్‌పార్టీ కార్యకర్త. ఈయనకు మంత్రి పదవీ సమానమైన కెబినెట్ ర్యాంక్ సౌకర్యాలను సర్కారు కల్పించింది.రెండు సంవత్సరాల పాటు ఈయన అధ్యక్షుడుగా ఉంటారని ఆదేశాల్లో తెలియజేసింది.



బిఆర్. నాయుడు

## కళ్యాణ కర్ణాటక ప్రాంత జిల్లాల్లో భారీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు తెరవాలి : సిఎంకు అటవీమంత్రి మనవి :

బెంగళూరు, జూన్ 14,ప్రభాతవార్త ప్రతినిధి : హైదరాబాద్ కర్ణాటక కళ్యాణ కర్ణాటక ప్రాంతంలోని ప్రతీ జిల్లాలో బృహత్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు తెరవాలని అటవీశాఖ మంత్రి ఈశ్వరఖండ్రే శుక్రవారం సిఎం సిద్దరామయ్యకు మనవి చేశారు. బెంగళూరులో జరుగుతున్న హెచ్‌కెడిబి సమావేశంలో ఈమేరకు సిఎంను కోరారు.వెనుకబడిన జిల్లాల్లో యువ తకు కొత్త ఉపాధిని కల్పించేందుకు సర్కారు స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్లను తెరిచి అక్కడ ట్రయనింగ్ ఇవ్వాలని కోరారు.ఇక్కడి జిల్లాల్లో ప్రతీచోట ఒక్కో తాలూకాల్లో కొత్తగా మహిళా డిగ్రీ కాలేజిలు తెరవాలి.కళ్యాణ కర్ణాటకలో ఉద్యోగుల నియామకాల్లో ఎలాంటి ఇబ్బందులు లేవు.ఆర్టికల్ 371జె వలన ఇక్కడ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అమలుకు చట్టం అభ్యంతరాలు ఉండవని చెప్పారు.ఈ ప్రాంతంలోని సర్కారు శాఖల్లో 36500 ఉద్యోగాలను భర్తీచేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మనవి చేశారు.



అటవీశాఖ మంత్రి ఈశ్వరఖండ్రే.

## కళ్యాణ కర్ణాటక ప్రాంతంలో స్కూళ్లు అంగనవాడీలు వసతి పాఠశాలలకు ప్రాధాన్యత ఇవ్వాలి : సిఎం

బెంగళూరు, జూన్14 ,ప్రభాతవార్త ప్రతినిధి : హైదరాబాద్ కర్ణాటక దెవలప్‌మెంట్ బోర్డులో ఈఏ దాది 2885 కోట్ల రూపాయ లను సద్వినియోగం చేసుకుని కళ్యాణకర్ణాటక జిల్లాల్లో సర్కారు బడులు,అంగనవాడీలు, వసతి పాఠశాలలకు కట్టడాలు నిర్మించేందుకు వినియోగించా లని జూలై 15లోగా కొత్త కార్యాచరణ పథకం సిద్దం చేయాలని ముఖ్యమంత్రి సిద్దరామయ్య చెప్పారు.ఆయన శుక్రవారం బెంగళూరులో గృహకార్యాలయం కృష్ణాలో హెచ్‌కెడిబి రివ్యూ సభలో మాట్లాడారు.కళ్యాణ కర్ణాటక ప్రాంతం అభివృద్ధి కోసం ఏటా 5వేలకోట్ల రూపాయలను వ్యయం చేసేందుకు ప్రభు త్వం బడ్జెట్‌లో కేటాయింపులు చేసింది.నిరుడు మిగిలిన నిధులను సద్విని యోగం చేసేందుకు కొత్తగా యాక్షన్‌ప్లాన్ రూపొందించాలని కోరారు. కళ్యాణ కర్ణాటక ప్రాంతంలోని బళ్లారి,కొప్పళ్,రాయ చూరు, కల్బుర్గి, విజయ నగర,బీదర్ యాదగిరి జిల్లాల్లో పాఠశాలల అభివృద్ధి పట్ల శాసన సభ్యులు శ్రద్ధపెట్టి పనిచేయాలని కోరారు.ఉన్నత విద్య విభాగంలో 41 మహిళా డిగ్రీకాలేజీలను ప్రారంభి ంచేందుకు చర్యలు తీసుకో వాలి. అడవుల పెంపుకోసం సామాజిక అరణ్యం పెంపు కార్యక్రమంలో ప్రజలను మమేకం చేసి పచ్చదనం వృద్ధి చేయాలని కోరారు.రెండు సంవ త్సరాలను ఒకేసారి విద్యాసంవత్సరంగా పరిగణించి అందుబాటులో ఉన్న నిధుల్లో 25శాతం నిధులను వ్యయం చేయాలని సూచించారు.ఈ ఏడాది బడ్జెట్‌లో 5వేలకోట్ల రూపాయాలను కేటాయిం చాము.వీటిని సద్వినియోగం చేసేందుకు జూలై నెలాఖరులోగా కొత్తగా యాక్షన్ ప్లాన్ సిద్దం చేయాలని అధికారులను కోరారు .పైన పేర్కొన్న జిల్లాల్లో బీసి హాస్టళ్లు,ఎస్సీ ఎస్టీ హాస్టళ్లు, విద్యార్థినుల రెసిడెన్షియల్ స్కూళ్లు, విద్యార్థినుల హాస్టళ్ల నిర్మాణా నికి ప్రాధాన్యత ఇచ్చి పనిచేయాలని అధికారులను ఆదేశించారు.సభలో మంత్రులు ఈశ్వర ఖండ్రే, డాక్టర్ శరణప్రకాష్ పాటిల్,శరణబసప్ప దర్శనాపూర్,రహీంఖాన్ ఎస్ఎస్.బోసు రాజు,శివరాజ్ తంగడగి,డి. సుధాకర్, కెకెఆర్‌డిబి అధ్యక్షుడు డాక్టర్ అజయ్‌సింగ్, ముఖ్యమంత్రి ఆర్థికసలహాదారు బసవరాజు రాయరెడ్డి సర్కారు అదనపు ముఖ్య కార్యదర్శి ఎల్ఏ అతీక్ తదితరులు పాల్గొన్నారు.



బెంగళూరులో శుక్రవారం హెచ్‌కెడిబి సమావేశంలో మట్లాడుతున్న సిఎం సిద్దరామయ్య.

## సర్కారు బడుల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కొత్తదారి వెతికిన ఉపాధ్యాయుడు :

కొప్పళ్ (అళవండి),జూన్14,ప్రభాతవార్త ప్రతినిధి : కర్ణాటకలో కన్నడ పాఠశాలల్లో విద్యార్థుల హాజరును పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు.తాజాగా కొప్పళ్ జిల్లాలోని అళవండి గ్రామంలో సర్కారు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అక్కడి ముఖ్య ఉపాధ్యాయుడు గురుస్వామి అనుసరించిన విధానాన్ని చూస్తే గురుదేవోభవ అని చెప్పక తప్పదు.తను ఉద్యోగం చేసే పాఠశాలలో కనీసం 25మంది విద్యార్థులకు తలా వెయ్యిరూపాయల వంతున ఈ ఉపాధ్యాయుడు సొంత డబ్బును వ్యయంచేసి బ్యాంకులో 10సంవత్సరాలకు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించారు.దీంతో ఈ స్కూల్లో ఇపుడు 55మంది విద్యార్థులు చదువుతున్నారు.పేద పిల్లల పేరిట తలా వెయ్యి రూపాయలను తన జేబునుంచి తీసి వారిపేరిట బ్యాంకు డిపాజిట్ చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు.సర్కారు బడులు ఉంటేనే కన్నడ భాష బతుకుందన్న నమ్మకం ఈ ఉపాధ్యాయుడికి ఉంది.అందుకే కళ్యాణ కర్ణాటక ప్రాంతంలో పేద విద్యార్థులకు విద్యాబుద్దులు చెప్పించి వారిని బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దేందుకు టీచర్ గురుమూర్తి అందిస్తున్న సేవలను అందరూ ప్రోత్సహించాల్సిందే.తన బడిలోని చదువుకునే విద్యార్థులు కనీసం పదో తరగతి వరకైనా క్రమం తప్పకుండా చదువుకుంటే పై చదువులకు ఫిక్స్‌డ్ డిపాజిట్ సొమ్ముమన పనికి వస్తుందని ఈయన చెబుతున్నారు.

## కర్ణాటకలో కట్టడ కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటా : శోభా కరంద్లాజె

బెంగళూరు, జూన్ 14,ప్రభాతవార్త ప్రతినిధి : కర్ణాటకలో కట్టడాలను నిర్మించే కార్మికుల సమస్యలను పరిష్కరి ంచేందుకు కృషి చేస్తామని కేంద్ర నూతన మంత్రి శోభా కరంద్లాజె చెప్పారు.ఆమె శుక్ర వారం కేంద్రమంత్రిగా బాధ్యతలు తీసుకున్నాక బెంగళూరు వచ్చి బిజెపి కార్యాలయంలో పార్టీ కార్య కర్తలను కలుసుకుని మాట్లాడారు.తనకు కేంద్ర కెబినెట్లో ఎంఎస్ఎంఇ, కార్మికశాఖ సహాయ మంత్రిగా అవకాశం ఇచ్చారు.దేశంలో లక్షలాదిమందికి ఉపాధిని కల్పించే లఘుఉద్యోగ్ పరిశ్రమలశాఖను, కార్మికశాఖలను సరిగ్గా పనిచేయించి ప్రజలకు కొత్త ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు.దేశంలో అసంఘటిత వలయంలో ఉన్న బిల్డింగ్ కార్మికులకు న్యాయం కలిగించేందుకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసేందుకు కార్మికసంఘాల నాయకులతో చర్చిస్తామని తెలిపారు.



బెంగళూరు బిజెపి కార్యాలయంలో పార్టీ కార్యకర్తలను కలుసుకున్న కేంద్ర నూతన మంత్రి శోభా కరంద్లాజె

## రేవ్‌పార్టీ కేసులో తెలుగు నటి హేమాకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు :

బెంగళూరు,జూన్14,ప్రభాతవార్త ప్రతినిధి : బెంగళూరు శివారులోని జిఆర్ ఫారంహౌసులో జరిగిన రేవ్‌పార్టీ కేసులో సిసిబి పోలీసులు అరెస్టు చేసిన తెలుగునటి హేమకు బెంగళూరు రూరల్ ఎన్‌డిపిఎస్ న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్‌ను బుధవారం మంజూరు చేసింది.అయితే ఆమె ఈనెల 14వరకు జ్యూడిషియల్ కస్టడీలో ఉండటంతో బెయిల్ వలన శుక్రవారం విడుదల చేశారు.హేమ తన లాయర్ చేత బెయిల్‌కు అర్జీ పెట్టుకోవటంతో న్యాయస్థానం అమె మనవిను పురస్కరించింది.నటి హేమ నుంచి పోలీసులు ఎలాంటి మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకోలేదు. పలురోజుల తరువాత ఆమెకు నార్కొటిక్ వైద్య పరీక్షలు నిర్వహించారు.తమ కక్షిదారురాలికి జామీను ఇవ్వాలని ఆమె తరపు లాయర్ చేసిన మనవితో ఎన్‌డిపిఎస్ న్యాయస్తానం బెయిల్ మంజూరు చేసింది.

## 21న బళ్లారి మేయర్ ఎన్నికలు

### - అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ కార్యాలయంలో సభ

బళ్లారి, జూన్14, ప్రభాతవార్త; ఈనెల 21వ తేదీన బళ్లారి మహానగర పాలికె మేయర్, ఉప మేయర్ ఎన్నికలు జరగనున్నాయి. మేయర్ స్థానాన్ని జనరల్ కేటగిరి అభ్యర్థికి కేటాయించారు. దీంతో మేయర్ స్థానం ఆశిస్తూ పలువురు కాంగ్రెస్ కార్పొరేటర్లు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. స్థానిక ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లం ప్రశాం త్‌ల నేతృత్వంలో జరిగిన సభలో పార్టీ కార్పొరేటర్లు పాల్గొన్నారు. మేయర్ పదవిని ఆశిస్తున్న వారిలో ముళ్లంగి నందీష్, గాదెప్ప, ప్రభంజన్ కుమార్, విక్కీల పేర్లు వినిపిస్తున్నాయి. సోమవా రంనాడు ఎమ్మెల్యేలు నాగేంద్ర, భరత్‌రెడ్డి, ఎంపీ తుకారాం, రాజ్యసభ సభ్యుడు సయ్యద్‌నాసీర్ హుసేన్‌ల సమక్షంలో మరొ క సభ జరుగుతుందని అల్లం ప్రశాంత్ తెలిపారు. ఇదే సభలో మేయర్ అభ్యర్థి ఎంపిక ఖరారు కానున్నదని తెలిపారు. మొత్తానికి బళ్లా రి పాలికె 23వ మేయర్, ఉప మేయర్ ఎన్నికలు సార్వజనికుల్లో ఆసక్తి రేపాయి. కలబుర్గి ప్రాంతీయ కమిషనర్ అధ్యక్షతన ఈనెల 21వ తేదీన శుక్ర వారం మధ్యాహ్నం 12;30 గంటలకు ఎన్నికలు జరుగుతాయి. అనంతరం ఉపమేయర్, స్టాండింగ్ కమిటీల సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరుగు తా యి. ప్రస్తుతం 39 మంది సంఖ్యాబలం కలిగిన బళ్లారి మహానగర పాలికె లో కాంగ్రెస్ 21, బీజేపీ 13 సభ్యులు ఉన్నారు. ఇండిపెండెంట్లుగా ఎన్నికైన ఐదు మంది సభ్యులు కాంగ్రెస్‌లో చేరడంతో ఆ పార్టీ బలం 26కు పెరిగింది.



సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే భరత్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు అల్లం ప్రశాంత్‌లు



04ATP14_04ATP14.qxd 14-06-2024 PM 11:26 Page 1



# హాట్ టాపిక్‌గా మారిన డాక్టర్ హరికృష్ణ ట్వీట్

## - ఆరోగ్యశ్రీతో ఎంతో మందికి సేవలు - పుట్టపర్తి డాక్టర్‌కు ప్రశంసల వెల్లువ

అనంతపురం, జూన్ 14 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆయన పేజీలో కీలక అధికారిగా పని చేసిన అనంతపురం జిల్లాకు చెందిన డా.హరికృష్ణ తాజాగా సోషల్ మీడియాలో చేసిన ట్వీట్ హాట్ టాపిక్ అవుతోంది. ఎటుచూసినా ఇది చర్చనీయాంశంగా మారింది. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి స్పెషల్ సెక్రెటరీగా హరికృష్ణ పని చేసేవారు. సీఎం రిలీఫ్ ఫండ్, ఆరోగ్యశ్రీ, జనరల్ గ్రీవెన్స్, ఓవర్ సీస్ కోఆర్డినేషన్ వంటి విషయాలకు ప్రత్యేక ఇన్‌చార్జ్‌గా వ్యవహరించేవారు. స్వతహాగా చిన్న పిల్లల డాక్టర్ అయిన ఆయన సోషల్ మీడియాలో కూడా యాక్టివ్‌గా ఉండేవారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు చెందినవారు డాక్టర్‌ను సంప్రదిస్తుండేవారు. ఎవరైతే నిజంగా ఆరోగ్య రీత్యా ఇబ్బంది పడుతూ.. ఖర్చు పెట్టలేని పరిస్థితుల్లో ఉన్నారోవారికి ఆరోగ్య శ్రీ ద్వారా, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చేతనైన సాయం డా.హరికృష్ణ, ఆయన సిబ్బంది చేసేవారు. ఆయన సీఎంఓలో కీలక పొజిషన్‌లో ఉన్న విషయం తెలుసుకున్న పలువురు హీరోల అభిమానులు తమ దృష్టికి వచ్చిన అనేక కేసులను డా.హరికృష్ణకు ట్యాగ్ చేసేవారు. ఆయన కూడా ఎవరు ఏమిటి అని చూడకుండా అర్హులైన వారికి సహాయం చేసేందుకు ఏ మాత్రం వెనుకాడేవారుకాదని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయడంతో వైఎస్.జగన్ ప్రభుత్వం పూర్తిగా తప్పుకున్నట్లైంది. ఇందులో భాగంగా డాక్టర్ హరికృష్ణ కూడా తన పదవీ కాలం పూర్తి అయిన క్రమంలో ఎమోషనల్ అవుతూ ఓ ట్వీట్ చేశారు. ఆ ట్వీట్ ఇలా ఉంది.. నమస్కారం ఇంత కాలం వైఎస్.జగన్ కేస్ ద్వారా వీలైనంత ఎక్కువ మందికి సహాయం అందించడానికి మాకున్న పరిధిలో మా శాయా శక్తుల అహర్నిశలు కృషి చేశాం. మా పదవీ కాలం ముగియడం ద్వారా ఇకపై ఈ వేదిక ద్వారా సేవలు అందించలేమని తెలియజేస్తున్నాం. ఆపదలో ఉన్నవారికి ఎంతటి అర్ధరాత్రి అయినా ఆపన్నహస్తం అందించాలని తపించిన మా టీంకు ఎప్పటికీ రుణపడి ఉంటాం. మా మీద నక్క మంతో ఎంతో మంది నిస్సహాయుల పరిస్థితిని మా దృష్టికి తెచ్చి వారికి సహాయం అందజేసే అవకాశాన్ని అదృష్టాన్ని మా కందించిన సహృదయులకు అన్ని పార్టీల కార్యకర్తలకు ముఖ్యంగా అందరూ తెలుగు సినిమా హీరోల అభిమానులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను జై హింద్ అంటూ ఆయన ట్వీట్‌లో పేర్కొన్నారు.



మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డితో డాక్టర్ హరికృష్ణ

**జూనియర్ డాక్టర్‌గా అవిశ్రాంత పోరాటం :**

డాక్టర్ హరికృష్ణ ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పుట్టపర్తి నియోజకవర్గం స్వస్థలం. కొత్తచెరువులో 2000 నుంచి 2005 వరకు చిన్న పిల్లల డాక్టర్‌గా ఎంతో సేవలు అందించారు. పుట్టపర్తి ప్రాంత వాసులే కాకుండా పెనుకొండ, హిందూపురం వాసులు సైతం వైద్యం కోసం డాక్టర్ హరికృష్ణ వద్దకు వచ్చేవారు. డాక్టర్ హరికృష్ణ క్లినిక్ కిటకిటలాడేది. తక్కువ ఫీజులతో వైద్య సేవలు అందించి మంచి పేరు తెచ్చుకున్నారు. డాక్టర్ హరికృష్ణ చదువుకునే రోజుల్లోనే జూనియర్ డాక్టర్ల అసోషియేషన్‌లో కీలక భూమిక పోషించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు హైదరాబాద్‌లో జూనియర్ డాక్టర్ల అసోషియేషన్ తరపున వైద్యుల కోసం, వైద్యుల హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలు నిర్వహించారు. కర్నూలు జిల్లాకు చెందిన మాజీ మంత్రి దివంగత శోభా నాగిరెడ్డి అక్క కుమార్తెను డాక్టర్ హరికృష్ణ వివాహం చేసుకున్నారు. ఈ పరిస్థితుల్లో మాజీ మంత్రి శోభా నాగిరెడ్డి కుటుంబ సభ్యులతో మంచి సంబంధాలు కొనసాగిస్తూ వచ్చారు. జూనియర్ డాక్టర్ల అసోషియేషన్‌లో కీలకంగా పని చేసినప్పుడు వైఎస్. కుటుంబంతో కూడా సంబంధాలు ఏర్పడ్డాయి. ఆ తర్వాత కాలక్రమేనా వైఎస్.షర్మిల పాద యాత్రలోనూ, వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలోనూ, డాక్టర్ హరికృష్ణ చురుగ్గా పాల్గొన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డాక్టర్ హరికృష్ణ పార్టీకి చేసిన సేవలకు గుర్తింపుగా సీఎంఓలో కీలక అధికారిగా బాధ్యతలు అప్పగించారు. అందులో భాగంగా ఆరోగ్యశ్రీ, సీఎం రిలీఫ్ ఫండ్ తదితర అత్యవసర వైద్య సేవలు ప్రజలకు వేగంగా తగిన రీతిలో అందించేందుకు హరికృష్ణ నేతృత్వంలోని బృందం చర్యలు తీసుకునే విధంగా అప్పటి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది.

# ఈ నెల 17న ఎడారికరణ నివారణ సదస్సు

## - పెద్ద ఎత్తున రైతుల సమీకరణ - ఎఎఫ్ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ వైవి.మల్లారెడ్డి వెల్లడి

అనంతపురం, జూన్ 14 ప్రభాతవార్త బ్యూరో

ఈ నెల 17వ తేదిన అనంతపురంలో అనంత కరువుల-ఎడరీకరణ నివారణ ప్రదర్శన, సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మిషన్ సభ్యులు, ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ వైవి.మల్లారెడ్డి వెల్లడించారు. ఈ సదస్సు అనంతపురం శివారులోని కదిరి రోడ్డులో వై.జంక్షన్ దగ్గర ఆర్డిటి సమ్మిలిత హై స్కూల్‌లో జరుగుతుందన్నారు. 17వ తేదిన ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు జరిగే ఈ సదస్సులో పెద్ద ఎత్తున రైతులు పాల్గొంటారని ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్, బండి వెంకటేశ్వర్లు, ఇతర శాస్త్రవేత్తలు పాల్గొంటారన్నారు. సదస్సు జరిగే ప్రాంతంలో ఎడారి నివారీకరణ చర్యలపై ప్రదర్శన శాలలు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. శుక్రవారం అనంతపురంలోని ఎఎఫ్ ఎకాలజీ సెంటర్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో డా.వైవి. మల్లారెడ్డి మాట్లాడుతూ.. ఐక్యరాజ్య సమితి ప్రతి ఏడాది జూన్ 17వ తేదిన ఎడారి నివారీకరణ చర్యలపై సదస్సులు నిర్వహిస్తోందని 1994 నుంచి ఈ కార్యక్రమాలు నిర్వహిస్తూ రైతులను చైతన్యవంతం చేస్తోందని ఆయన వెల్లడించారు. అనంతపురం జిల్లాలో ప్రతియేటా ఎడారి నివారీకరణపై రైతులను జాగృతం చేసేందుకు సదస్సులను నిర్వహిస్తూ వచ్చామని, గత ఏడాది నిర్వహించలేక పోయామని, ఆయన వెల్లడించారు. అనంతపురం జిల్లాలో నాలుగైదు ఏళ్లుగా కరువు పరిస్థితులు కనిపిస్తున్నాయని, కొన్ని సందర్భాల్లో పంటలు పెట్టుకోక బీడు భూములు దర్శనమిస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గత ఏడాది, సరైన వర్షం రాక 50 శాతం భూములను తమ భూములను రైతులు బీడులు పెట్టుకున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఒక వేల వర్షాభావ పరిస్థితులు ఎదురైతే భూములను బీడులుగా పెట్టుకోరాదని, కంది, ఆముదం, మిల్లెట్స్ లాంటివి పంటలు సాగు చేసుకోవాలని ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పుడు రైతుల్లో కొత్తట్రెండ్ కనిపిస్తోందని, చిన్న జీవాలు పెంచుకునేవారు వారు, గడ్డి కూడా వేసుకుంటున్నారని ఈ ప్రక్రియ కూడా రైతులు అమలు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కరువు నివారణకు వివిధ పథకాలు అమలు చేస్తూ వస్తున్నాయని, అందులో కొంత మేర ఫలితాలు ఉన్నప్పటికీ ఇంకా పాలక ప్రభుత్వాలు రైతుల కోసం ఎంతో చేయాల్సి ఉందని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అనంతపురం జిల్లాలో అన్ని ప్రాంతాల్లో కరువు పరిస్థితులు నెలకొంటున్నాయని, ఏదో ఒక ప్రాంతానికే కరువు పరిమితం కావడం లేదని ఆయన వెల్లడించారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి బుందేల్‌ఖండ్ ప్రాజెక్టును అమలు చేయాలని విభజన చట్టంలో ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ వైవి.మల్లారెడ్డి

# ఉదయం చూసారు మధ్యాహ్నం పనులు మొదలు పెట్టారు

కళ్యాణదుర్గం టౌన్, జూన్ 14 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం పట్టణంలో అన్నా క్యాంటీన్ అతి త్వరలో ప్రారంభిస్తామని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. శుక్రవారం కళ్యాణదుర్గం పట్టణంలో స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో బళ్లారి రోడ్డులో ఉన్న అన్నా క్యాంటీన్‌ను సందర్శించి కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం అలాగే పేదలకు అన్నం పెట్టే ఈ అన్నా క్యాంటీన్‌ను కూడా ఆపేసిన చేతకాని ప్రభుత్వం అన్నారు. సీఎంగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేసిన 24 గంటల్లోనే చరిత్రలో నిలబడిపోయే 5 సంతకాలు చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకి దక్కిందన్నారు. మన కళ్యాణదుర్గంలో ఉన్న ఈ అన్నా క్యాంటీన్‌ను వచ్చే జులై చివర్లో కానీ ఆగస్టు మాసంలో కానీ పూర్తి చేసి పేదలకు అన్నం పెట్టే కార్యక్రమం త్వరలోనేమొదలు పెడతామని ఎమ్మెల్యే సురేంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, ఎమ్మెల్యే అల్లుడు అవినాష్, మున్సిపల్ మాజీ చైర్మన్ వైపి రమేష్, పట్టణ అధ్యక్షులు శర్మాస్ వలి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అబ్దుల్ రహీం(బుజ్జి), నరసాపురం మురళీ, సీనా అనిల్, శివాయి రామ్మోహన్ యాదవ్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



అన్నా క్యాంటీన్



ప్రజలతో నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

# బక్రీద్ పండుగను మత సామరస్యంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోండి - జిల్లా ఎస్పీ గౌతమి శాలి

అనంతపురం, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి

బక్రీద్ పండుగను మత సామరస్యంతో ప్రశాంతి వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ గౌతమిశాలి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం మత పెద్దలు, పోలీసు అధికారులతో ఎస్పీ ఈరోజు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముస్లిం మత పెద్దలతో ముఖాముఖి మాట్లాడారు. ఏవైనా ఇబ్బంది లుంటే తెలుసుకుని పరిష్కరించేలనే ఉద్దేశ్యంతోనే ఈ సమావేశం నిర్వహించామని తెలిపారు. అనంతపురం జిల్లా.. మత సామరస్యానికి ప్రతీక అని, జూన్ 17వ తేది బక్రీదు పండుగను ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంతోషంగా జరుపుకో వాలన్నారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే వార్తలపై అప్రమత్తంగా ఉండాలని, ఏ చిన్న సమస్య వచ్చిన వెంటనే పోలీస్ అధికారులకు తెలియజేయాలన్నారు. అనంతపురంలో ముస్లిం సోదరులు ఎక్కువగా ఉన్నారని, బక్రీదు పండుగను అన్ని మతాలవారు పరస్పరం సహకరించుకొని సోదర భావంతో పండుగను జరుపుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడ ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని భద్రతా ఏర్పాట్లు చేపట్టామన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతపురంలో ఉన్న జంతు వధశాలలలో నీటి సమస్య అండ్ పారిశుద్ధ్య, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా మున్సిపల్, విద్యుత్ అధికారులు ఏర్పాట్లు చేసేలా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ సమావేశంలో అనంతపురం డిఎస్పీ టివివి ప్రతాప్, ఏఆర్‌డిఎస్పీ మునిరాజ, సీఐలు క్రాంతికుమార్, ధరణికిషోర్, ప్రతాప్‌రెడ్డి, ఆర్ఎస్ఐ జాఫర్, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ రక్తదాత అవార్డు అందుకున్న రాష్ట్రపతి అవార్డు గ్రహీత కె.జయమారుతి

అనంతపురం న్యూటౌన్, జూన్ 14 ప్రభాతవార్త

.ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని రెడ్ క్రాస్ సొసైటీ అనంతపురం శాఖ ఆధ్వర్యంలో స్థానిక రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ వి.వినోద్ కుమార్, అనంతపురం మున్సిపల్ కమిషనర్ మేఘస్వరూప్, అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న చేతుల మీదుగా రాష్ట్రపతి అవార్డు గ్రహీత కె.జయమారుతి ఉత్తమ రక్తదాత అవార్డు అందు కున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.వినోద్‌కుమార్ కె.జయమారుతిని అభినందించి ఇంకా ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని పేర్కొన్నారు.



అవార్డు అందుకుంటున్న దృశ్యం

# ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్-2025కు దరఖాస్తు చేసుకోండి

అనంతపురం న్యూటౌన్, జూన్ 14 ప్రభాతవార్త

జిల్లాలో అన్ని ప్రాథమిక/ప్రాథమికోన్నత/ఉన్నత పాఠశాలల, ఆదర్శ పాఠశాలలు, జూనియర్ కళాశాలల ప్రధానోపాధ్యాయులు/ ప్రిన్సిపాల్ లకు తెలియజేయడమేమనగా మినిస్టర్ ఆఫ్ ఉమెన్ అండ్ చైల్డ్ డెవలప్ మెంట్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియాచే స్థాపించబడిన ప్రతిష్టాత్మకమైన ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్-2025 అవార్డుల కొరకు తగిన గుర్తింపు పొందిన గుండె ధైర్యము, నిశ్వార్థము, అసాధారణమైన ధైర్యం, అసాధారణ సామర్థ్యాలు, ఆదర్శం, క్రీడలు, సామాజిక సేవ, సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణ, కలలు, సంస్కృతి, ఆవిష్కరణలో పాల్గొని సమాజంపై విస్తృతంగా ప్రభావం చూపించిన 5 సంవత్సరాల పైబడిన 18 సంవత్సరాలకు (31.07.2024 తేది నాటికి) మించకుండా జాతీయ స్థాయిలో అవార్డు కొరకు దరఖాస్తును ఆన్‌లైన్‌లో నమోదు చేయుటకు చివరి తేది జులై31 అని జిల్లా విద్యాశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలియజేశారు.

# సిడిపిఓలతో సమీక్ష సమావేశం

అనంతపురం న్యూటౌన్, జూన్ 14 ప్రభాతవార్త

అనంతపురంలోని ఐసిడిఎస్ పిడి కార్యాలయంలో శుక్రవారం జిల్లాలోని 11 మంది సిడిపిఓలతో ప్రాజెక్టు డైరెక్టర్ బిఎన్ శ్రీదేవి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ.. అంగన్‌వాడీ సెంటర్స్ నిర్దేశించిన సమయానికి 9 నుంచి 4 గంటల వరకు తెరవాలన్నారు. టిహెచ్‌ఆర్ డిస్ట్రిబ్యూషన్ ఎక్కడ కూడా సమస్యలు రాకుండా లబ్దిదారులతో సమన్వయం చేసుకుని అందరికీ ఇవ్వాలన్నారు. ప్రీ స్కూల్ క్రమం తప్పకుండా చేయాలి, పిల్లల చదువులు ప్రతి నెల 10వ తేదిలోగా చేయాలన్నారు. వరల్డ్ ఎన్విరాన్‌మెంట్ డేను నిర్వహించిన అందరూ డాక్యుమెంటేషన్ చేయాలన్నారు. మిల్క్, ఎగ్స్, సంపూర్ణ పోషణ కిట్స్ ఎక్కడా గ్యాప్స్ లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓలు, నోడల్ ఆఫీసర్ వనజాక్షి, డిసిపిఓ, సీనియర్ అసిస్టెంట్ ధనలక్ష్మి, బాబా నూరుద్దీన్, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ రఘు, అసిస్టెంట్ షాహీనా పాల్గొన్నారు.



సమీక్ష నిర్వహిస్తున్న పిడి

# దళారీల మాటలు నమ్మి మోసపోవద్దు

## - 24:7 మీకు అందుబాటులో ఉంటా.. ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం అర్బన్, జూన్ 14 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ నియోజ కవర్గంలో దళారీల మాటలు ఎవరు నమ్మవద్దని మీకు పదవులు లేదా ఇతర పనులు చేయిస్తామని డబ్బులు అడిగితే ఇవ్వద్దని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. మీకు ఏ పని కావాలన్నా 24:7 నేను అందుబాటులో ఉంటానని ఎప్పుడైనా మీరు రావచ్చని ఆయన స్పష్టం చేశారు. అనంతపురం నగరంలోని పాతూరు, రైల్వేస్టేషన్ సమీపంలోని అన్నక్యాంటీన్లను ఆయన పరిశీలించారు. తెలుగుదేశం హయాంలో నిత్యం పేదల ఆకలి తీర్చిన ఈ క్యాంటీన్లు మూతపడిన తీరు గురించి ఆయన ఆరా తీశారు. పూర్తిగా శిథిలావస్తకు చేరుకున్న ఈ క ్యాంటీన్లను వెంటనే మరమ్మత్తులు చేయించాలని ఆదేశించారు. త్వరలోనే వీటిని తెరిచి మళ్లి పేదలకి తక్కువ ధరకే భోజనం అందిస్తామని స్పష్టం చేశారు. పింఛన్ల పెంపుదలపై వృద్దులు, మహిళలు ఆనందం వ్యక్తం చేస్తూ దగ్గుపాటి ప్రసాద్‌కు మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ.. నిన్నటి వరకు రాష్ట్రం ఒక అంధకారంలో ఉందని ఇప్పుడు చంద్రబాబు రూపంలో వెలుగు వచ్చిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఐదు హామీల మీద ఆయన సంతకాలు చేశారని అన్నారు. ఇప్పటి వరకు జగన్ ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు గంగారామ్, గాజుల ఆదెన్న, టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు పోతుల లక్ష్మి నరసింహులు, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంఘ తేజశ్విని, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సాలర్ బాషా, నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, 12వ డివిజన్ కార్పోరేటర్ జనబలం బాబా ఫక్రుద్దీన్, మాజీ కార్పోరేటర్లు గుర్రం నాగభూషణం, పావురాల చంద్రశేఖర్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి లక్ష్మీనరసింహా, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి, టిడిపి మాజీ నగర అధ్యక్షుడు కృష్ణకుమార్, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచిహరి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళీ, రాయలసీమ బలిజ సంఘం యువజన అధ్యక్షుడు తొండ పాటి రమేష్, టిఎన్‌టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కుళ్లాయప్ప, సురేంద్ర కొండా, డిష్ ప్రకాష్ మున్సిపల్ అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్





అన్నా క్యాంటీన్లను పరిశీలిస్తున్న దగ్గుపాటి వెంకట ప్రసాద్

# ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, జూన్ 14 ప్రభాతవార్త

ప్రపంచ రక్తదాతల దినోత్సవం పురస్కరించుకుని అనంతపురం రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నగరం లోని పాతూరులో వున్న రెడ్‌క్రాస్ సొసైటీ కార్యాలయంలో శుక్రవారం రక్తదాన శిబిరాల నిర్వాహకులకు అభి నందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి థులుగా రెడ్ క్రాస్ సొసైటీ అనంతపురం బ్రాంచ్ ప్రెసిడెంట్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, నగరపాలకసంస్థ కమీషనర్ మేఘస్వరూప్, అసిస్టె ంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, రెడ్‌క్రాస్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ స్టేట్ మెంబర్ కాపు రామ చంద్రారెడ్డి పాల్గొన్నారు. జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్‌పర్సన్ కాపు భారతి సభాధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సప్తగిరి క్యాంపర్ ప్రైవేటు లిమిటెడ్ వారి సహకారంతో రెడ్ క్రాస్ సొసైటీ ఆవరణలో ఏర్పాటు చేసిన శుద్ధజల కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానికి ముందుకు రావాలని రక్తదానం చేసిన ప్రతి ఒక్కరూ హీరోలే అని పేర్కొన్నారు. రక్తదాన శిబిరాలు నిర్వహించి ఎక్కువ మొత్తంలో రక్తం సేకరించి ప్రాణాపాయస్థితిలో వున్న వారికి సకాలంలో రక్తం అందించి ప్రాణాలను కాపాడాలన్నారు. మహిళలు ప్రసవ సమయంలో రక్తం అందక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అలాంటి సమయంలో రక్తం అందించి తల్లీబిడ్డ ప్రాణాలను కాపాడాలని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధులను ఎదుర్కొనేం దుకు సిద్ధంగా వుండాలన్నారు. అనంతరం నగరపాలక సంస్థ కమీషనర్ మేఘ స్వరూప్ మాట్లాడుతూ రక్తదానం యొక్క ఆవశ్యకతను వివరించి ప్రపంచ రక్తదాన దినోత్సవం యొక్క అంశం థ్యాంక్యూ బ్లడ్ డోనర్స్ అని తెలియ చేశారు. రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కాపు భారతి మాట్లాడుతూ రక్తదానం చేసే ప్రతి యూనిట్ రక్తం ద్వారా ముగ్గురు నిండు ప్రాణాలను కాపా డవచ్చన్నారు. రక్తదానం చేయడం ద్వారా ఆరోగ్యంగా వుంటారని తెలియచే శారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ సంస్థకు తమ వంతుగా సేవలు అందించిన సప్తగిరి క్యాంపర్ వైస్‌ప్రెసిడెంట్ హనీ ఫ్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఈబి.దేవి, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ పాల్ రవికు మార్, డిఎల్ఏటిఒ అను పమ జేమ్స్‌ను, ఆలంబన జనార్ధన్‌ను జిల్లా కలెక్టర్ సన్మానించారు. అలాగే గత సంవత్సర కాలంలో రెడ్‌క్రాస్ సొసైటీ యొక్క సంయుక్త ఆధ్వర్యంలో స్వచ్ఛంధ సంస్థల సహకారంతో రక్తదాన శిబిరాలు నిర్వహించిన నిర్వా హకులకు జ్ఞాపికలు అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంస్థల ప్రతినిధులు, రెడ్‌క్రాస్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు, రక్తదాతలు, వాలంటీర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



రక్తదానం చేస్తున్న దృశ్యం



జ్ఞాపిక అందచేస్తున్న జిల్లా కలెక్టర్

# పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు ప్రాధాన్యత

## - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుత్తి, జూన్ 14 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు సముచిత ప్రాధాన్యత కల్పించి గౌరవిస్తామని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తనను నమ్మి గెలిపించిన కార్యకర్తలకు పార్టీ పదవుల్లో, నామినేటెడ్ పోస్టుల భర్తీలో ప్రాధాన్యత ఇస్తామన్నారు. అదేవిధంగా తన పేరు చెప్పి ఎవరైనా గ్రామాల్లో గానీ, వార్డుల్లో గానీ పదవులు, పోస్టులు ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేస్తే సహించబోమని అలాంటి వారి వ్యవహారం తన దృష్టికి తీసుకరావాలన్నారు. అటువంటి వారిని ఉపేక్షించబోమన్నారు. నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా తాను కృషి చేస్తానని, ప్రజలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో వుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతున్న దృశ్యం

# ఖరీఫ్ సాగుకు సమాయత్తం



మాట్లాడుతున్న డిడిఎ మద్దిలేటి



సమావేశానికి హాజరైన రైతులు

శింగనమల, జూన్ 14 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం ఖరీఫ్-2024 సాగుకు సమాయత్తం అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వనరుల కేంద్రం నుంచి డిడిఏ మద్దిలేటి, ఏడిఏ శైలజా, కెవికె రెడ్డిపల్లి నుంచి శాస్త్రవేత్త కిషోర్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిడిఏ మద్దిలేటి మాట్లాడుతూ.. నేల ఆరోగ్యం క్షీణించి నేటి సాగు భూములలో సేంద్రీయ కర్బనం అత్యల్ప స్థాయికి పడిపోయిందని, దానిని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. అందులో భాగంగా పశువుల పేడను వాడాలని, పచ్చిరొట్టె ఎరువులు అయిన జనుము, జీలుగ, పిల్లిపెసర, మినుము, పెసర సాగు చేసి భూమిలో కలియ దున్నాలన్నారు. జిప్సమ్ వాడకం వల్ల కూడా నేల యొక్క ఉదగని సూచి మెరుగుపడుతుందని తెలిపారు. ఏడి ఏ శైలజా మాట్లాడుతూ.. భూమిలోకి వర్షం నీరు ఇంకే విధంగా ఒంటి మడకతో భూమిని దున్నుకోవాలని, వాలుకు అడ్డంగా దున్నుకోవానలి, ప్రతి రైతు తాను సాగు చేసే పంట విత్తనానలు విత్తన శుద్ధి చేసుకోవాలని తెలిపారు. కెవికె శాస్త్ర వేత్త కిషోర్‌రెడ్డి మాట్లాడుతూ.. కందిలో విత్తన శుద్ధి ఫ్లోరిపాస్‌తో చేసుకోవడం వల్ల పంటను తొలి 30 రోజులు రక్షించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్.అన్వేష్‌కుమార్, ఎంపిఈఓలు, వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# నాకు శుభాకాంక్షలు చెప్పేందుకు పూలహారాలు, శాలువాలతో రావద్దు

## - మొక్కలు, పుస్తకాలు, పెన్నులు తీసుకురండి

## - పార్టీ శ్రేణులకు, శ్రేయోభిలాషులకు, అభిమానులకు దగ్గుపాటి పిలుపు

అనంతపురం అర్బన్, జూన్ 14 ప్రభాతవార్త

గత వారం రోజులుగా తనకు శుభాకాంక్షలు తెలిపేందుకు ఎంతో కర్చు వెచ్చించి పూల హారాలు, శాలువాలు తీసుకొస్తున్నారని దయచేసి ఇక వాటిని తీసుకురావద్దని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు, అభిమానులనుద్దేశించి ఆ యన ఒక ప్రకటన విడుదల చేశారు. వారం రోజులుగా తన కు శుభాకాంక్షలు తెలిపేందుకు చాలా మంది వస్తున్నారని ఇది తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. కానీ ఎంతో ఖర్చు వెచ్చించి పలహారాలు, శాలువాలు తీసుకొని రావటం నాకు కొంత బాధ కలిగించిందని అన్నారు. ఇకపై వాటి స్థానం లో మొక్కలు పుస్తకాలు, పెన్నులు తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్

# అనంత నుంచి ఇంకా పదవులు దక్కేనా..!

(మొదటి పేజీ తరువాయి ) పొలిట్‌బ్యూరో సభ్యునిగా కాలవ శ్రీనివాసులు పని చేస్తూ వచ్చారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడుకు అత్యంత సన్నిహితునిగా వ్యవహరిస్తూ వచ్చారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్రస్థాయిలో కీలక పదవి కాలవ శ్రీనివాసులకు ఇచ్చే అవకాశం లేకపోలేదు. ఇప్పటికే కురుబ సామాజిక వర్గానికి ప్రాధాన్యతనిస్తూ పెనుకొండ ఎమ్మెల్యే సవితకు మంత్రి పదవి ఇచ్చిన విషయం తెలిసిందే. వాల్మీకి సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇవ్వడంలో కూడా మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులుకు చీఫ్ విప్ లేదా డిప్యూటీ స్పీకర్‌పోస్టు ఇచ్చే అవకాశం లేకపోలేదని చర్చ ఉంది. అయితే ఇప్పటికే రాష్ట్రంలో చాలా మంది మాజీ మంత్రులను సీనియర్ నేతలను పక్కన పెట్టి కొత్తవారికి అవకాశం ఇచ్చిన సందర్భాలు కూడా తాజా మంత్రి వర్గాన్ని బట్టి చెప్పవచ్చు. ఇదే జరిగితే శాసనసభకు మొదటి సారి ఎన్నికైన తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్‌రెడ్డి, లేదా శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిలలో ఒకరికి విప్ పదవి ఇచ్చే అవకాశం కూడా లేకపోలేదని టిడిపిలో చర్చ నడుస్తోంది. వైసీపీ హయాంలో జెసి సోదరులు వివిధ రూపాల్లో కష్టాలు ఎదుర్కొన్నారని, ఆ నేపథ్యంలో జెసి అస్మిత్ పేరును పరపిశీలించే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అదే సమయంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన బండారు శ్రావణిశ్రీకి ప్రాధాన్యత ఇవ్వడంలో భాగంగా విప్ పదవి ఆమెకు ఇచ్చే అవకాశం లేకపోలేదని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అనంతపురం జిల్లాకు సంబంధించి మంత్రి వర్గంలో పయ్యావుల కేశవ్‌కు అవకాశం ఇచ్చినందున మరొకరికి అవకాశం ఇస్తారని అందులో భాగంగా కాలవ శ్రీనివాసులు, జెసి అస్మిత్‌రెడ్డి, బండారు శ్రావణిలలో ఒకరికి ఏదో ఒకటి కీలక పదవి ఇచ్చే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు.

# పాఠశాలలకు విద్యాకానుక కిట్ల పంపిణీ

## - ఎంఈఓ నరసింహరాజు

శింగనమల, జూన్ 14 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం మండల వ్యాప్తంగా ఉన్న 39 ప్రాథమిక, 3 ప్రాథమికోన్నత, 10 ఉన్నత పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరంలో విద్యార్థులకు విద్యా కానుక కిట్లకు సంబందించిన వస్తువులను మండల విద్యాధికారి కార్యాలయం నుంచి శుక్రవారం సంబంధిత పాఠశాలలకు పంపిణీ చేశారు. 1 నుంచి 10వ తరగతి వరకు పాఠ్యపుస్తకాలు 25,595, 1 నుంచి 10 బ్యాగులు 3,478, బెల్టులు 2,309, యూనిఫాంలు 3,478 జతలు, 6నుంచి 10 వరకు నోట్ పుస్తకాలు 20,842, 1 నుంచి 10వ తరగతి వరకు షూలు 3,483, 1వ తరగతికి బొమ్మల విఘంటువు 268, 6వ తరగతికి ఆక్స్‌ఫర్డ్ నిఘంటువు 399లు పంపిణీ చేసినట్లు ఎంఈఓ నరసిం హరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 శివ ప్రసాద్, మండల విద్యా కార్యాలయం సిబ్బంది, సిఆర్‌పిలు, పిపిఐలు, ఐపిఆర్‌పిలు తది తరులు పాల్గొన్నారు.



విద్యాకానుక కిట్లను పాఠశాలలకు పంపిణీ చేస్తున్న దృశ్యం

# రాష్ట్ర హోంశాఖ మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన రాయల్ మురళీ

అనంతపురం, జూన్ 14 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం శాఖ మంత్రిగా నియమితులైన విశాఖ జిల్లా పాయికారావు పేట ఎమ్మెల్యే వంగల పూడి అనితకి టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళీ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.



హోం మంత్రికి పుష్పగుచ్ఛాలు అందజేస్తున్న దృశ్యం